ప్రజాశక్తి

శనివారం 14 సెప్టెంబర్ 2024   8 పేజీలు



గుంటూరు



పల్నాడు

పీడిస్తున్న జ్వరాలు!

వర్షాలతో ముందుకు కదలని మురుగు నీరు - ఫాగింగ్‌పై పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఇటీవల భారీ వర్షాల తరువాత గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వైరల్ జ్వరాలు పెరుగుతున్నాయి. దోమల బెడద ఎక్కువైంది. మున్సిపల్, పంచాయతీ అధికారులకు ఫాగింగ్ ఊసే లేకుండా పోయింది. పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. దీంతో విష జ్వరాలు విజంభిస్తున్నాయి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా తీవ్రం అవుతున్నాయి. ప్రతి పల్లెలోనూ జ్వరపీడితులు మంచాన పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు జ్వరపీడితులతో కిటకిటలాడుతున్నాయి. గతం కంటే ఓపీకి వచ్చిన వారి సంఖ్య పెరిగింది. జ్వరమొస్తే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు.

క్షీణించిన పారిశుధ్యం కూడా జ్వరాల విజంభణకు ఒక కారణమవుతోంది. ఏ గ్రామంలోనూ పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టే దాఖలాలు లేవు. ఎక్కడికక్కడే మురుగు నిలిచి దోమలు విజంభిస్తున్నాయి. ఈ దోమల బెడద వల్ల డెంగీ, మలేరియా ప్రబలుతున్నాయి. వారానికి ఒకసారి ఫాగింగ్ ద్వారా దోమల నివారణకు చర్యలు చేపట్టాల్సి ఉన్నా ఆ పనులు చేయడం లేదు. మేజర్ పంచాయతీల్లో సైతం ఫాగింగ్ లేదు. తాగునీటి పథకాలు క్లోరినేషన్ చేయడంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. పారిశుధ్యం మెరుగు, దోమల నివారణకుచర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి.



జ్వరాల బారిన పడిన చిన్నారులతో చిలకలూరిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో రద్దీ

గుంటూరు నగరంలో పలు ప్రాంతాల్లో మురుగునీటి పారుదల సరిగా లేదు. చెత్తకుప్పలు ఎప్పటికప్పుడు తొలగించడం లేదు. వర్షాలకు తడిసి దోమల బెడద పెరిగింది. మంగళగిరి, తెనాలి, తాడేపల్లి, పొన్నూరు పట్టణాల్లో కూడా జ్వర పీడితుల సంఖ్య పెరిగింది. భారీ వర్షాలు ఎక్కువగా కురిసిన దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి రూరల్, పెదకాకాని, కాకుమాను, ప్రత్తిపాడు మండలాల్లో ఇప్పటికీ పారిశుధ్యం మెరుగుపడలేదు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య పెరిగింది. డెంగీ కేసులు కూడా పెరుగుతున్నాయి. వ్యాధి నిర్ధారణ కోసం పరీక్షలకు వేలాది రూపాయిలు ఖర్చు చేయాల్సి వస్తోంది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి, మాచర్ల, పిడుగురాళ్ల, వినుకొండ, నర్సరావుపేట, చిలకలూరిపేటలో జ్వరాల కేసులు భారీగా పెరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు రోజుకు సగటున 100 వరకు వస్తున్నారు. మలేరియా, టైఫాయిడ్ లక్షణాలున్న వారికి పలు పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ చేస్తున్నారు. డెంగీ కేసులు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ రహదారులపై మురుగు పారుదల ఎక్కువగా ఉంది. దాచేపల్లి, మాచవరం, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ, అమరావతి మండలాల్లో అధిక వర్షాలు, వరదల వల్ల పారిశుధ్యం క్షీణించింది. ఆయా గ్రామాల్లో జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ కరువైంది.



నరసరావుపేటలో నివాళులర్పిస్తున్న గుంటూరు విజయ్‌కుమార్ తదితరులు

సీతారాం ఏచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, తాడేపల్లి రూరల్

వామపక్ష యోధుడు, సిపిఐ (ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు అన్నారు. విద్యార్థి నేతగా మొదలై సిద్ధాంత వేత్తగా, వామపక్ష మేధావిగా దేశ రాజకీయాలపై అత్యంత ప్రభావాన్ని సీతారాం ఏచూరి కలిగించారని కొనియాడారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కోటప్పకొండ రోడ్డు పల్నాడు విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో, తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కెబి భవన్‌లో శుక్రవారం సీతారాం ఏచూరి సంతాప సభలు జరిగాయి. నరసరావుపేటలో సభకు సిపిఎం సీనియర్ నాయకులు కె.రామారావు, వడ్డేశ్వరంలో సభకు రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్నా శివశంకరరావు అధ్యక్షతన వహించారు. నరసరావుపేటలో సీతారాం చిత్రపటానికి సీనియర్ నాయకులు ఎవికె దుర్గారావు పూలమాలలేయగా వడ్డేశ్వరంలో రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, కె.శివరామకృష్ణయ్య

▶ 2లో



వడ్డేశ్వరంలో నివాళులర్పిస్తున్న వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు

ప్రశ్నాపత్రంలో మార్పులు చేయండి

వీసీని కలిసి విన్నవించిన ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల సంఘం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ కె.గంగధం రావును ఆంధ్రప్రదేశ్ డిగ్రీ కళాశాలల సంఘం ప్రతినిధులు శుక్రవారం కలిశారు. డిసెంబర్ నుంచి వర్సిటీ నిర్వహించనున్న డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షల ప్రశ్నపత్రాల రూపకల్పనలో మార్పులు చేయాలని కోరారు. గతంలో అబ్జెక్టివ్ విధానంలో ప్రశ్న పత్రం ఇవ్వడం వల్ల అనేక మంది విద్యార్థులు తక్కువ మార్కులు వచ్చి నష్టపోయారని, డిస్క్రిప్టివ్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలోని పలు యునివర్సిటీలు డిస్క్రిప్టివ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వీసి దృష్టికి తీసుకెళ్లారు. డిగ్రీ జవాబు పత్రాల మూల్యాంకనానికి చెల్లించే రెమ్యూనరేషన్ కొన్నేళ్లుగా పెంచలేదని, ఇప్పుడు పెంచాలని కోరారు. వీసీని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ కళాశాలల అధ్యాపక సంఘం అధ్యక్షులు జి.నాగరాజు, ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షులు కె.మోహనరావు, శేషగిరిరావు, చలం, రవీంద్ర ఉన్నారు.

19 నుండి పాఠశాల క్రీడలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని అన్ని మండలాల్లో ఈనెల 19, 20, 21 తేదీల్లో స్కూల్ గేమ్స్ నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) సెక్రెటరీ మల్లెంపూడి రవి తెలిపారు. శుక్రవారం స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉర్దూ హైస్కూల్లో స్కూల్ గేమ్స్ నిర్వహణపై జిల్లాలోని మండల, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ (ఇన్‌ఛార్జిల) సమావేశం నిర్వహించారు. 19-21 తేదీల్లో అన్ని మండలాల్లోనూ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, చెస్, యోగా, షటిల్ బ్యాడ్మింటన్ ఏడు క్రీడాంశాల్లో పోటీలు ఉంటాయన్నారు. మండల స్థాయిలో టోర్నమెంట్ కం సెలక్షన్ ద్వారా ఎంపికైన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయికి పంపాలన్నారు. నియోజకవర్గస్థాయి పోటీలు ఈనెల 24, 25, 26 తేదీలలో నిర్వహించాలని, అక్కడ ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు పంపాలని చెప్పారు. ప్రతి మండల, నియోజకవర్గ ప్రతినిధులు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో ఏడు నియోజకవర్గాల ప్రతినిధులు, 18 మండలాల ప్రతినిధులు హాజరయ్యారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, పాశం రామారావు తదితరులు

27న జాషువా జయంతి సభ

గుమ్మా సాంబశివరావు, గంటేడ గౌరునాయుడికి జాషువా సాహిత్య పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ సాహితీవేత్త, పుస్తక సమీక్షకులు గుమ్మా సాంబశివరావు, 'పాడుదమా స్వేచ్ఛాగీతం' గేయ రచయిత గంటేడ గౌరునాయుడుకి ఈనెల 27న గుంటూరులో జరిగే జాషువా జయంతి సభలో 'గుర్రం జాషువా సాహిత్య పురస్కారం-2024' ప్రదానం చేయనున్నట్లు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలియజేశారు. శుక్రవారం బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కెఎస్ లక్ష్మణరావు, విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు, తదితరులు జాషువా జయంతి సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లా, వేజండ్లకు చెందిన గుమ్మా సాంబశివరావు తెలుగు సాహితీ రంగానికి విశేష సేవలు అందించారన్నారు. ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక కావటమే కాకుండా, దాదాపు 15 అవార్డులు వరించాయని,

▶ 2లో

అక్రమాలు ఒకచోట.. తనిఖీలు మరోచోట..

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రేషన్ బియ్యం అక్రమ నిల్వలు చేస్తున్నది ఒకచోటైతే మరోచోట తనిఖీల ద్వారా వాస్తవాలను కప్పిపుచ్చేలా అధికారులు వ్యవహరించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై 'రూపం మారినా నల్లదారికే బియ్యం' పేరుతో ప్రజాశక్తిలో శుక్రవారం ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ, రెవెన్యూ అధికారులు తనిఖీలకు వచ్చారు. అయితే ఆరోపణలున్న మిల్లులో కాకుండా మరో మిల్లులో తనిఖీలతో తతంగాన్ని ముగించారు. మండలంలోని జానపాడులో రేషన్ బియ్యాన్ని నిల్వ చేసి మూసివేతకు గురైన మిల్లులో తనిఖీలతో సరిపెట్టారు. ప్రస్తుతం అధికారులు చెబుతున్న బాలాజి రైస్ మిల్లును లీజ్‌కు తీసుకున్న లీజుదారులు వివరణతో ఉన్నతాధికారులకు నివేదించారు. ఇక్కడేమీ అక్రమాలు జరగడం లేదని నివేదికలో పేర్కొన్నారు. అయితే రెండు నెలలుగా రేషన్ బియ్యం అక్రమ రవాణాకు కేంద్రంగా ఉన్న మరో మిల్లు అయిన, అదే ప్రాంతంలోని రామనాథం (ప్రస్తుతం వాడుకలో ఉన్న పేరు) మిల్లు జోలికి మాత్రం వెళ్లలేదు. తనిఖీల సందర్భంలో విలేకర్లకు సైతం సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం.

ప్రేమ పేరుతో మోసం - యువకునిపై కేసు

ప్రజాశక్తి - తెనాలి

ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన యువకుడిపై కేసు నమోదైంది. వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని చినరావూరుతోటకు చెందిన యువతి, హైదరాబాద్‌కు చెందిన సమీప బంధువైన యువకుడు శ్యామ్ కుమార్ అలియాస్ శ్యామ్‌సన్ ప్రేమించుకున్నారు. ప్రేమ పేరుతో శారీరకంగానూ దగ్గరయ్యాడని, ఇప్పుడు పెళ్లికి నిరాకరించాడని యువతి తెనాలి పోలీసులను శుక్రవారం ఆశ్రయించడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.



సాంకేతికతను అందిపుచ్చుకోండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులు కూడా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి కోరారు. 32వ డివిజన్ శారదానికేతన్ స్కూల్‌లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డిజిటల్ తరగతుల నిర్వహణ కోసం ఎల్ఇడి టీవీలను శుక్రవారం అందించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. జీవితాల్లో వెలుగులు నిండాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. ఇప్పుడు మొత్తం డిజిటల్ మారిపోయిందని, రాబోయే కాలం మొత్తం డిజిటల్ యుగంగా మారిపోతుందని చెప్పారు. వీటికి అనుగుణంగా మన విద్యార్థుల కోసం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎల్ఇడి టీవీలు అందజేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కొమ్మాలపాటి శ్రీనివాసరావు, అయినవోలు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సదస్సుల నిర్వహణకు ప్రతిపాదనలు పంపండి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఉన్న ఆరు కళాశాలల అధ్యాపకులు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించే జాతీయ, అంతర్జాతీయ సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు, వర్క్ షాపులకు ప్రతిపాదనలు పంపాలని విశ్వవిద్యాలయ యుజిసి విభాగం ఇన్‌ఛార్జి కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ వై.అశోక్ కుమార్ తెలిపారు. రెగ్యులర్, సెల్ఫ్ ఫైనాన్స్ విభాగాల అధ్యాపకులు ఈ సదస్సులో నిర్వహణ చేయవచ్చని పేర్కొన్నారు. ఆయా విభాగాల అధ్యాపకులు అక్టోబర్ 19వ తేదీలోగా సదస్సుల వివరాలను యుజిసి సెక్షన్‌కు పంపాలని సూచించారు. సదస్సుల నిర్వహణకు నిధులను యూనివర్సిటీ విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి - చేబ్రోలు

అన్ని గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుండి వచ్చేనెల 2 వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల నిర్వహించాల్సి ఉందని ఎంపిడిఒ బి.బాబురావు తెలిపారు. దీనిపై మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం, తాగునీటిపై అవగాహన పెంచాల్సి ఉందన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించాలని, చెత్త నిల్వలున్న ప్రదేశాల్లో శుభ్రం చేయించాలని చెప్పారు. సమావేశంలో తహశీల్దార్ కె.శ్రీనివాసశర్మ, ఇఒపిఆర్‌డి జి.శ్రీనివాసరావు, మండల కో-ఆర్డినేటర్ జి.ప్రసాదరావు, ఎపిఎం వి.నాగేశ్వరరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై సదస్సు

నులిపురుగుల నివారణపై మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపిడిఒ బి.బాబురావు, తహశీల్దార్ కె.శ్రీనివాసశర్మ మాట్లాడుతూ నులిపురుగు దినోత్సవాల్లో ప్రభుత్వ ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని కోరారు. వైద్యాధికారి శైలజ మాట్లాడుతూ పెద్దలు కూడా నులిపురుగుల నివారణ మందులు వేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమం డి వార్మింగ్ చేయబడని పిల్లలకు స్థానిక ప్రభుత్వ హెల్త్ క్లినిక్‌లో సంప్రదించాలన్నారు.

ఆర్‌విఆర్‌లో ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు



వేడుకలను ప్రారంభిస్తున్న ఎస్పీ, డిఎల్ఎస్ఎ సెక్రెటరీ

ఉజ్వల భవిష్యత్తుకు విద్యార్థి దశే కీలకం అని, ర్యాగింగ్, డ్రగ్స్ నిరోధానికి కఠిన చట్టాలు సత్వరమే అమలు జరుగుతున్నాయని గుంటూరు అర్బన్ ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ అన్నారు. చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు, 'ఇల్-ఎఫెక్ట్స్ అఫ్ ర్యాగింగ్' అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు అర్బన్ ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్, డిఎల్ఎస్ఎ సెక్రెటరీ, సివిల్ జడ్జి టి.లీలావతి పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు విలువైన సమయాన్ని వధా చేయకుండా తాము ఎంచుకొన్న కోర్సులలో నైపుణ్యవద్ధి దిశగా రాణించాలన్నారు. సాంకేతిక మాధ్యమాల ద్వారా ప్రతి సంఘటన త్వరితగతిన అందరికి చేరుతున్న సమయంలో ప్రతి అవాంఛనీయ, సమాజానికి హానికలిగించే ప్రతి అంశాన్ని పోలీస్ శాఖా పరిశీలించిన తర్వాత సత్వరమే శిక్షలు అమలవుతున్నాయన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్నేహ పూరిత వాతావరణాన్ని కల్పిస్తూ మార్గదర్శకులుగా వుండాలన్నారు. జడ్జి టి.లీలావతి మాట్లాడుతూ జీవితంలో కళాశాల విద్య మధుర జ్ఞాపకాలను మిగుల్చుతుందన్నారు. ర్యాగింగ్, డ్రగ్స్ నిరోధానికి న్యాయ స్థానం ద్వారా అమలవుతున్న కఠిన చట్టాల గూర్చి ఈ సందర్భంగా ఆమె వివరించారు. అనంతరం విద్యార్థులు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహం నింపాయి. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓజోన్ పొర పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-గుంటూరు



బహుమతులు అందజేస్తున్న సెక్రెటరీ, తదితరులు

ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా స్థానిక టిజెపిఎస్ కాలేజి, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ పరిధిలో అంతర కళాశాలల వక్తత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి.బ్రహ్మం పాల్గొని మాట్లాడుతూ మానవ సమాజ మనుగడ కోసం తప్పనిసరిగా ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందన్నారు. మానవ తప్పిదాల వలన ప్రకతిలో అనేక మార్పులు ఏర్పడి మానవాళికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, బావి తరాల మనుగడ కోసం ఓజోన్‌ను పరిరక్షించాలన్నారు. పోటీల్లో యస్.నిఖిత(వి.జె. డిగ్రీకళాశాల), వి.పూజిత (జి.సి.కె.వి.యన్ డిగ్రీ కళాశాల, ఐ.సాయికుమార్ (సెయింట్ జెవియర్ ఫార్మసీ కాలేజి, వరుసగా ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించగా వారికి సెక్రటరీ చేతుల మీదగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ ఏ.బి.పి. మనోహర్, జిల్లా ఎన్ఎస్ఎస్ నిర్వహణ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, డాక్టర్. వి.రవికుమార్, ఆర్.జయశైలజ, జి.సురేష్‌బాబు పాల్గొన్నారు.

సంఘం డెయిరీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి మండల ఫణిదం గ్రామంలో శుక్రవారం సంఘం డైయిరీ, ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. మాజీ సర్పంచి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 40 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. డాక్టర్ కె.ప్రసాద్, యశ్వంతరావు, మేనేజర్ గోపి, జేఈ నవీన్, జేఈవో ఎం రఘునాధరావు, వెటర్నరీ అసిస్టెంట్ మైనేని సురేష్ పాల్గొన్నారు.



వరద బాధితులకు గుంటూరు జిల్లా కోల్డ్ స్టోరేజ్ అసోసియేషన్ విరాళం

ప్రజాశక్తి-గుంటూరు : వరద బాధితులను ఆదుకోవడానికి గుంటూరు జిల్లా కోల్డ్ స్టోరేజ్ అసోసియేషన్ సభ్యులు రూ.5 లక్షల విరాళం అందచేశారు. విరాళం చెక్కును జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు టి.సూర్యప్రకాశరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు కరువు విపత్తులు సంభవించినా తమ అసోసియేషన్ సభ్యులు సహకారం అందిస్తున్నామని చెప్పారు. అసోసియేషన్ కార్యదర్శి పి.సురేంద్రబాబు, సభ్యులు మానం శ్రీనివాసరెడ్డి, షేక్ లాల్ వజీర్ పాల్గొన్నారు.

రేపు రాష్ట్ర రజక ఉద్యోగుల ఆత్మీయ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న రజక ఉద్యోగుల ఆత్మీయ సదస్సు ఈనెల 15న గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్య గళ్లా మాధవి, విశాఖ పట్టణం ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వివిధ శాఖల్లో పనిచేస్తున్న రజక ఉద్యోగ ప్రముఖులు హాజరు కానున్నారని తెలిపారు.

వైసిపి నాయకులు ప్రసాదరావు మృతి

ప్రజాశక్తి - పొన్నూరు : పొన్నూరు మండలం నండూరు గ్రామానికి చెందిన తురిమెళ్ళ ప్రసాదరావు మృతి వైసీపీకి తీరని లోటని పొన్నూరు నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి అంబటి మురళీకష్ణ పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకష్ణ ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ ప్రసాదరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాజర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌సిఆర్‌ఎం హైస్కూల్లో హిందీ దివస్

ప్రజాశక్తి - తెనాలి : స్థానిక మారిస్ పేటలోని నల్లమోతు చెంచు రామానాయుడు పురపాలక ఉన్నత పాఠశాలలో శుక్రవారం హిందీ దివస్ వేడుకలను హిందీ ఉపాధ్యాయ సంఘం గుంటూరు జిల్లా శాఖ, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనిమిరెడ్డి విజయకుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

27న జాషువా జయంతి సభ

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక, సాంస్కృతిక అంశాలపై 27 రచనలు చేశారన్నారు. ఇంకా రేడియో ప్రసంగాలు, అంతర్జాతీయ, జాతీయ సదస్సుల్లో ప్రసంగించారన్నారు. జాషువా సాహిత్యం- సామాజిక స్పహ అనే అంశంపై 150కిపైగా ప్రసంగాలు చేశారన్నారు. అలాగే 'పాడుదమా స్వేచ్ఛాగీతం- ఎగరేయుదమా జాతిపతాకం గీతంతో ప్రజల్లో దేశభక్తి భావాన్ని నింపటమే కాకుండా అభ్యుదయ సాహిత్యాన్ని సమాజానికి అందించిన గొప్ప సాహితీవేత్త గంటేడ గరునాయుడు అని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం, దళవాయి పేటకు చెందిన ఈయన తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసి, అంచలంచెలుగా ఎదిగారన్నారు. 'స్నేహ కళాసాహితి' సంస్థను ఏర్పాటు చేసి సాహిత్య సేవ చేస్తున్నారన్నారు. ఆయన రాసిన పాడుదమా స్వేచ్ఛాగీతం గేయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశంగా బోధిస్తుందన్నారు. కవితలు, కథలు, వ్యాసాలతో కూడిన 20 గ్రంథాలు రాశారని, పలు పురస్కారాలు అందుకున్నారన్నారు. జాషువా జయంతి సభలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, ఎంవిఎస్ వర్మ, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ పాల్గొంటారన్నారు. కరపత్రం ఆవిష్కరణలో వివిధ సంఘాల నాయకులు ఇ.అప్పారావు, ఎమ్.ఎ.చిష్టీ, ఎం.కిరణ్, బి.శ్రీనివాసరావు, ఎస్.పద్మ, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి

(మొదటి పేజీ తరువాయి)

పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయా సభల్లో విజయ్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎం నాయకునిగా సీతారాం ఏచూరి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అనేక ప్రజా ఉద్యమాల్లో, బహిరంగ సభల్లో పాల్గొని ఉత్తేజపరిచారని గుర్తు చేశారు. 1974లో ఎస్ఎఫ్ఐలో చేరి అనంతరం అంచలంచెలుగా ఎదిగారని, కేంద్ర కమిటీ సభ్యునిగా, పొలిట్‌బ్యూరో సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన కృషి ఎనలేనిదన్నారు. వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశానికి మతోన్మాద బిజెపి ముప్పు పొంచి ఉందని తొలినాళ్లలోనే అంచనా వేసిన అపర మేధావి ఏచూరి అన్నారు. దేశానికి దిక్సూచి మార్క్సిజం మాత్రమేనని ఉద్ఘాటించారని, పెట్టుబడిదారి విధానానికి ప్రత్యామ్నాయంగా సోషలిజం స్థాపనకు పాటుపడ్డారని చెప్పారు. ప్రపంచంలో కమ్యూనిస్టు పార్టీలు ఎన్ని ఉన్నా మానవాళి విముక్తి మాత్రం మార్క్సిజం మాత్రం ద్వారానే సాధ్యమవుతుందనే సీతారాం ఏచూరి మాటలు స్ఫూర్తిదాయమని చెప్పారు. 1992లో ప్రపంచ దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలను ఒకే వేదికపై తెచ్చి మార్క్సిజమే అజేయమైనదని చాటి చెప్పారన్నారు. 1996లోనే బిజెపి ప్రమాదం దేశానికి పొంచి ఉందని, లౌకిక పార్టీలన్నిటిని ఏకం చేశారని అన్నారు. రాజ్యసభ సభ్యునిగా ఎంతో విలువైన ఉపన్యాసాలు చేశారని, అట్టడుగున ఉన్న వ్యవసాయ కార్మికుల కోసం ఉపాధి హామీ చట్టం, గిరిజనుల కోసం అటవీ హక్కుల చట్టం, రైతుల కోసం భూసేకరణ చట్టాన్ని తేవడంలో కీలకంగా వ్యవహరించారని తెలిపారు. రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిజానికి చావులేదని తన సైద్ధాంతిక పటిమతో చాటి చెప్పిన గొప్ప మేధావి ఏచూరి అని అన్నారు. నిబద్ధత కలిగిన గొప్ప సిద్ధాంతకర్త సీతారాం ఏచూరి జీవితం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తి కావాలన్నారు. నరసరావుపేట సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, నాయకులు డి.శివకుమారి, జి.మల్లేశ్వరి, టి.పెద్దిరాజు, పల్నాడు విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, పల్నాడు బాలోత్సవాల కమిటీ కార్యదర్శి కె.కోటేశ్వరరావు, కె.రామారావు, సిపిఐ సీనియర్ నాయకులు షేక్ బుడే, ఐలు నాయకులు బి.సలీం, మహిళా సంఘం నాయకులు ఫాతిమా, కుమారి, సిపిఎం నాయకులు షేక్ సిలార్ మసూద్, ఎం.ఆంజనేయులు, ఎస్.వెంకటేశ్వరరాజు, ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హుస్సేన్, రబ్బాని, సుభాష్ చంద్రబోస్, జిలానీ మాలిక్, యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు. వడ్డేశ్వర సభలో కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, వివిధ సంఘాల నాయకులు డి.వెంకటరెడ్డి, బి.వెంకటేశ్వరరావు, జె.బాలరాజు, బి.కోటేశ్వరి, ఎం.పకీరయ్య, బి.దశరథరెడ్డి, భక్తిరెడ్డి, వీరస్వామి, డి.విజయ్‌బాబు, ఎస్.కె గన్, అప్పలస్వామి పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

హత్యాయత్నం కేసులో 6గురు ముద్దాయిలను పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సత్తెనపల్లి పట్టణ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సిఐ బి.బ్రహ్మయ్య వివరాలను వెల్లడించారు. ఈనెల 11వతేదీ రాత్రి సుమారు 11:40 గంటల సమయంలో సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లి ఆంజనేయస్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ముద్దాయిలు అయిన గొల్లపల్లి అచ్యుత్ మరియు జీవన్ లు అతివేగంగా తమ మోటార్ సైకిల్ పై తిరుగుతూ హల్ చల్ చేస్తుండగా అక్కడే ఉన్న రాచమంటి పవన్ కళ్యాణ్ మరియు కరేటి వెంకటేష్ వారిని వారించడంతో ఘర్షణ చోటు చేసుకుంది. ఈక్రమంలో నిందితులు గొల్లపల్లి అచ్యుత్ , గర్నెపూడి పవన్, మరోనలుగురు దాసరి కోటేశ్వరరావు, మల్లెం వెంకటేష్, గురజాల విజయ్ కుమార్ , ప్రవీణ్‌లతో కలసి తిరిగి అక్కడికి వచ్చి గొడవ పెట్టుకున్నారు. వారి వెంట తెచ్చుకున్న కత్తులతో వెంకటేష్ , పవన్ కళ్యాణ్ లను విచక్షణారహితంగా దాడి చేయగా తీవ్ర గాయాలపాలయ్యారు. చుట్టుప్రక్కల రాగా ముద్దాయిలు అక్కడి నుండి పారిపోయినట్లు, దెబ్బలు తగిలిన పవన్ కళ్యాణ్ మరియు కరేటి వెంకటేష్ లను సత్తెనపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించి అక్కడ ప్రథమ చికిత్స పొందిన అనంతరం అక్కడి నుండి మెరుగైన వైద్యం గుంటూరు తరలించినట్లు సిఐ తెలిపారు. రాచమంటి పవన్ కళ్యాణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. దర్యాప్తు లో బాగంగా సి ఐ ఆదేశాల మేరకు ఎస్ ఐ-ఎంమ్ సంధ్యారాణి సిబ్బంది సహాయంతో ఆరుగురు ముద్దాయిలైన సత్తెనపల్లి 21వ వార్డుకు చెందిన గొల్లపల్లి అచ్యుత్ , గొల్లపల్లి జీవన్, గర్నెపూడి పవన్, దాసరి కోటేశ్వరరావు, మల్లెం వెంకటేష్, 22 వార్డుకు చెందిన గురజాల విజయ్ కుమార్ లను అరెస్టు చేసి వారిని నుండి హత్యకు ఉపయోగించిన రెండు కత్తులు రెండు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి వ 14 రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు.



మీడియాకు వివరాలు వెల్లస్తున్న సిఐ బి.బ్రహ్మయ్య.. వెనక వరుసలో ముసుగుల్లో నిందితులు



అన్నదానం ప్రారంభిస్తున్న తులసి ధర్మచరణ్

పేదలకు వేదా సీడ్స్ అన్నదానం

ప్రజాశక్తి-గుంటూరు

పేదలకు, నిరాశ్రయులకు అన్నదానం చేయడం గొప్ప విషయం అని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. స్థానిక గుజ్జనగుండ్లలోని శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద శ్రీగణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో గణపతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి తులసి ధర్మచరణ్ ముఖ్య అతిథిగా హజరై అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాలా గొప్పదని అన్నారు. ప్రతి ఒక్కరు సమాజంలో కుల, మత రహిత సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.

గణేష్ మండపాలను సందర్శించిన లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి: పట్టణంలోని గణేష్ మండపాలను మంత్రి నారా లోకేష్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. పట్టణంలోని సంక బాలాజీ గుప్తా ఆధ్వర్యంలో రామ్ దర్బార్ గణపతి మండపంను రూ.2 కోట్ల 30 లక్షల రూపాయల నోట్లతో అలంకరణ చేసిన రామ్ దర్బార్ గణపతిని నారా లోకేష్ సందర్శించారు. పాత మంగళగిరి సీతారామ కోవెలలో గణేష్ మండపంను, సత్తెనపల్లి సుబ్బయ్య సెంటర్లో గల గణేష్ మండపంలో, జిఆర్ స్కూల్ వద్ద గల గణేష్ మండపాలను సందర్శించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సంక బాలాజీ గుప్తా, టిడిపి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, టిడిపి అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, దామర్ల రాజు,కాంద్రు శ్రీనివాసరావు, జనసేన నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

తహాశీల్దార్‌కు డీలర్ల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి తహాశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన డి.సీతారామయ్యకు తాడేపల్లి మండల డీలర్ల అసోసియేషన్ సంఘం శుక్రవారం అభినందనలు తెలిపింది. ఆ మేరకు ఆయన్ను కలిసి శాలువా, బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ సతీష్, ఆర్ఐ వంశీ, డీలర్లు వి.బ్రహ్మానందరావు, డి.బసివిరెడ్డి, వి.చంద్రశేఖర్, జి.విజయ్, కె.దుర్గ, వరప్రసాదరావు, మూర్తి, సుందరరావు, డి.బాలాజీ, శ్యామ్, గాలయ్య పాల్గొన్నారు.

కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



మాట్లాడుతున్న బైరగాని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు

భారీ వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయిన కౌలురైతులను ఆదుకోవాలనీ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు కొరారు.స్థానిక బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో యం.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌలు రైతులకే నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో భూస్వాములు, భూయజమానుల పేర్లే నామోదు చేస్తున్నారని విమర్శించారు భూయజమానులు ఒప్పుకుంటేనే వాస్తవ సాగుదారులైన కౌలురైతుల పేర్లు నామోదు చేస్తున్నారన్నారు. పంట నష్టపోయిన వారికే పరిహారం ఇవ్వాలన్నారు. కౌలురైతులు పంటలను నమోదు చేయకుండా సేద్యం చేయని భూయజమానుల పేర్లే నమోదు చేయటం దారుణం అన్నారు.కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యలు జరిగే అవకాశం ఉందన్నారు.కౌలు రైతులను ఆదుకోవాలనీ, వెంటనే అన్నదాత సుఖీభవ విడుదల చేయాలని తదితర డిమాండ్లపై సచివాలయాల వద్ద, మండల కేంద్రంలో ఆందోళనలు చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో బొట్ల రామకృష్ణ, చుక్క యానాదుల తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామ కాపురస్తులు గోళ్ళమూడి. పాండురంగారావు ఉద్యోగ రిత్య బాపట్ల జిల్లా లో నివాసం ఉంటున్నారు. గోళ్ళమూడి పాండురంగరావు భార్య గోళ్ళమూడి పార్వతి తెలియచేయడం ఏమనగ నేను మా స్వగ్రామం ఐనా చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామం వెళ్లి బాపట్లకు తిరిగి వస్తుండగా మార్గం మధ్యంలో చేబ్రోలు వద్ద చూసుకొనగా నాకు సంబంధించిన పొన్నూరు మండలం వలభరాయపాలెం గ్రామంలోని పూర్వీకుల నుండి సంక్రమించిన పొలం తాలూకు దస్తావేజు లు సర్వే నెం. 289-2A1బి డి. నెం.60/1991 లో గల 4 ఎకరాల 32 సెంట్లు గల భూమి తాలుకు ఒరిజినల్ డాక్యుమెంట్స్ కవరు కనబడలేదు. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ నెంబర్ కి తెలియపరచగలరు.

ఇట్లు :-
జి.రంగారావు.
సెల్ నెం.9908568322.

పబ్లిక్ నోటీసు

మా క్లయింట్ అయిన గుంటూరు జిల్లా, తెనాలి పట్టణం, గంగానమ్మపేట, అగ్నికులక్షత్రీయ వీధి, డోరు నెం. 7-26-1రు కాపురస్తుడు కదిరి వెంగయ్య గారి కుమారుడు నరసింహారావు గారి వద్ద సంజాయిషీ పొందిన ప్రచురించుచున్న పబ్లిక్ నోటీసు.

నా క్లయింట్ 2006వ సం॥ నుండి 2017వ సం॥ వరకు 1) నాతాని శ్రీనివాస్ (పెద్దబుజ్జి), తండ్రి: రామానుజయం. 2) కొత్తమాను నాగ వెంకట ఆంజనేయులు తండ్రి: తులసీదాసు 3) నాతాని సుధాకర్, తండ్రి: రామానుజయం, తెనాలి 4) నాతాని ఉజ్వల, భర్త: సుధాకర్ తెనాలి వారలతో కలసి జాయింట్గా హైద్రాబాద్ మరియు దాని పరిసర ప్రాంతాలలో చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారం సంధర్భంగా పై పేర్కొన్న నలుగురు కలసి నా క్లయింట్ వద్ద ఈ దిగువ పేర్కొనిన ఖాళీలు పూరించని మా క్లయింట్చే సంతకాలు చేసిన బ్యాంక్ చెక్కులను, స్థలాలు మరియు పొలాలు వాటి ఓనర్ల వద్ద ఎగ్రిమెంటు పొందే సమయంలో హామీగా చూపు నిమిత్తం అనియు, వ్యాపారం పూర్తి అవగానే తిరిగి ఇస్తామనియు నమ్మించి మా క్లయింట్ వద్ద పొందియున్నారు. మా క్లయింట్ సదరు వ్యాపారంను 2017వ సం॥లో నిలుపుదల చేసి యున్నాడు. కానీ పై పేర్కొనినవారు సదరు చెక్కులు నా క్లయింట్‌కి తిరిగి ఇవ్వకుండా కుంటిసాకులు చెపుతూ కాలయాపన చేయడమే కాక వాటిని తమ అనునాయులు ద్వారా నా క్లయింట్ పై తప్పుడు సంగతులతో కేసులు దాఖలు చేయించి అక్రమ లబ్ది పొందాలని ప్రయత్నించుచున్నట్లుగా మా క్లయింటుకు తెలియవచ్చినది.

మా క్లయింట్ వారికి గతంలోనే తన చెక్కును తనకు తిరిగి ఇవ్వమని లీగల్ నోటీసులు జారీచేసి యున్నాడు. వారిపై క్రిమినల్ కంప్లైంట్ దాఖలు చేసియున్నాడు. కావున యిందుమూలముగా యావన్మందికి తెలియ చేయునది ఏమనగా:- ఈ దిగువ పేర్కొనిన చెక్కులను నా క్లయింట్ ఎవరికి ఎటువంటి బాకీల తీర్మానం నిమిత్తం గానీ లయబిలిటీ తీర్మానం నిమిత్తంగా గాని యిచ్చియుండనందున ఎవరైనా వాటిని వినియోగించిన యెడల మా క్లయింట్‌ని బద్ధపర్చజాలవు మరియు మా క్లయింటు తీసుకొను అన్ని సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాద్యులు కాగలరు.

చెక్కుల వివరములు:- తెనాలి యాక్సెస్ బ్యాంక్ ఎకౌంటు నెం: 556010100000365, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ నెం: యుటిఐబి 0000556 చెందిన 1)113511, 2)105051, 3)105053, 4)105054, 5)105055, 6)071638, 7)061569 8) 093203, 9) 090232 సదరు ఎకౌంట్‌ని నా క్లయింట్ 2019 సం॥లో క్లోజ్ చేసియున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. కొత్తపేట, తెనాలి ఎకౌంట్ నెం: 10382317688- ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ నెం: యస్.బి.ఐ.యన్ 0000927 చెందిన చెక్కు నెం: 0638646, 0638648.

ఆర్.రాఘవేంద్రరావు
బి. సాంబశివరావు
న్యాయవాదులు, కొత్తపేట, తెనాలి

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఈ.పి.నెం.18/2024 ఇన్ ఓ.యస్.నెం.544/2023

బిట్వీన్:
Yarru Krishna Kumari ...డి.హెచ్.ఆర్
And
Tullimilli Gopi ...జె.డి.ఆర్
To,
Tullimilli Gopi, S/o Late Chintaiah,
Telaprolu Road, Athota Village, Kollipara Mandal, Guntur Dist.

పై నెంబరు ఈ.పి లో డిక్రి అమలు నిమిత్తం ఆర్డరు 21 రూలు 54 నోటీసులు మీకు శ్రీకోర్టువారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.04-10-2024వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు ఈ.పి.ని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా:04-10-2024

శ్రీ చందు వెంకటేశ్వరరావు,
డి.హెచ్,ఆర్ తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.94408 52446.

జనరల్ నోటీసు
BEFORE THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE: AT TENALI
I.P.No.29/2024

Between:-
Shaik Mohammad Khasim ...Petitioner
Vs
1.Yes Bank Rep by its Manager, Hydarabad
2.Axis Bank Rep by its Manager, Vijayawada
3.Aditya Birla Finance Ltd Rep by its Manager, Gujarat
4.Pay Sense Loan App Rep by its Manager, Mumbai
5.Finzy Loan App Rep by its Manager, Mumbai
6.Paytm App Rep by its Manager, Chennai
7.KreditBee Loan App Rep by its Manager, Bangalore
8.Kotak Mahindra Bank Rep by its Manager, Mumbai ...Respondents.

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది.20-09-2024 వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా:20-09-2024

M.P.Bhimeswar,
T.Sudhakar,
పిటీషనర్ తరపు అడ్వకేట్స్,
తెనాలి, సెల్ నెం.9133331157

ప్రకటన

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, నారా కోడూరు గ్రామ వాస్తవ్యులు నా క్లైయింట్ అయిన జమ్ముల ఋషేంద్రమణి భర్త ఉమామహేశ్వరరావు ద్వారా సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ జేయునది ఏమనగా,

నా క్లైయింట్ కు చెందిన వేజెండ్ల రెవిన్యూ గ్రామం లోని సర్వేనెం. 620/1ఎ లో య .0-79 సెంట్లు మింజువలె య. 0-77 సెంట్లు , డి నెం : 620/1బి 2 రు లో య . 0-32 సెంట్లు మింజువలె య . 0-15 సెంట్లు వెరశి య .0-92 సెంట్లు మెరక భూమికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెం : 1991/85 సదరు దస్తావేజు వేజెండ్ల ప్రసాదరావు గారి కుమారుడు సుబ్బారావు గారు వేజెండ్ల గ్రామ కాపురస్తుడు షేక్ నబీసాహేబు గారి కుమారుడు షేక్ అబ్దులు ఘని ద్వారా క్రయం పొందిన ఈ లింకు డాక్యుమెంటును జిరాక్స్ తీయు నిమిత్తం ది. 30-08-2024వ తేదీన నా క్లైయింట్ అయిన జమ్ముల ఋషేంద్రమణి గారు ఒరిజినల్ దస్తావేజును తీసుకుని నారాకోడూరు గ్రామంలో జిరాక్స్ సెంటర్ కు పోవుచుండగా మార్గమధ్యంలో జారీ పోయినది. సదరు దస్తావేజునుగురించి చుట్టుప్రక్కల వారిని అడిగినప్పటికీ వారికి దొరకలేదని తెలిపియున్నారు. సదరు దస్తావేజు ఇప్పటివరకు విచారించినను దొరకలేదు. ఎవ్వరికైనను సదరు దస్తావేజు దొరికిన యెడల ఈ క్రింది ఫోను నంబర్లకు ఫోను చేసి తెలియ పరచగలరు. అట్లుగాక ఏ విధంగానైనను సదరు దస్తావేజును అన్యాక్రాంతము చేసిన యెడల అవి చెల్లనేరవు. మీ పై నా క్లైయింట్ తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు మీరు బాధ్యులగుదురు అని యావన్మంది ప్రజానీకానికి తెలియజేయుచున్నాను.

ఇట్లు
తాడిబోయిన శ్రీనివాసరావు
అడ్వకేట్, నోటరీ, చేబ్రోలు.
సెల్ నెం.9985037928, 9441963442.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు, బాపట్ల
ఐ.పి.నెం.15/2024

బిట్వీన్:
బూర్లగడ్డ సుబ్రమణ్యం ...పిటిషనర్
అండ్
1) పాతెల్ల శ్రీకాంత్, 2) తటవర్తి వెంకట నారాయణ, 3) పొత్తూరి శివ నాగేశ్వరరావు, 4) బొగ్గవరపు వెంకటేశ్వర్లు, 5) గడ్డిపాటి శ్రీనివాసరావు, 6) ఉప్పాడ సరోజనీ, 7) పేర్ల లక్ష్మణరావు, 8) గుర్రం రమేష్, 9) గుర్రం పవన్ కుమార్, 10) వనమ నాగలక్ష్మి, 11) ది ఆఫీసియల్ రిసీవర్, జిల్లా కోర్టు కాంపౌండ్, గుంటూరు .....రెస్పాండెంట్స్

ఈ నెంబరు పిటిషనరు గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు, బాపట్ల లలో ఐ.పి.నెం.15/2024ను ఇన్ సాల్వెంట్ గా డిక్లేర్ చేయమని పై రెస్పాండెంట్స్ పై ఐ.పి.నెం.15/2024 పిటిషను దాఖలు చేసినారు. పైన చూపించిన పై రెస్పాండెంట్స్ గాక పిటిషనరుకి ఎవరైనా బాకీ ఇచ్చి యున్న యెడల ది.30-09-2024 వ తేదీన ఉ. గం.10-30ని.లకు మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది.30-09-2024

సం/- బత్తుల ఏసుబాబు,
పిటిషనర్ తరపు న్యాయవాది,
బాపట్ల.

బహిరంగ ప్రకటన

గుంటూరు సీటి, అనందపేట, పొన్నూరు రొడ్డు, కాపురస్తులైన షేక్ హుస్సేన్ సాహెబ్ గారి కుమారుడు అబ్దుల్ హకీమ్ సాహెబ్ గారి వద్ద నుండి సంజాయిషి పొంది యావన్మదికి తెలియజేయునది ఏమనగా

మా క్లయింట్ అయిన అబ్దుల్ హకీమ్ సాహెబ్ గారు సర్వే నెం. 58 మరియు 48 గా గల అంగలకుదురు గ్రామం నందు య. 1-10 1/2 సెంట్లు భూమిని యక్కాల రామయ్య మరియు వగైరాల వద్ద నుంచి ది.06-06-1984 తేదిన కొనుగోలు చేసి తెనాలి సబ్ రిజిష్టారు వారి కార్యాలయం నందు ద.నెంలు. 2520/1984, 2521/1984, 2522/1984, 2523/1984, 2524/1984, 2525/1984 మరియు 2526/1984 లు గా రిజిష్టారు పొందియున్నారు. మా క్లయింట్ అయిన అబ్దుల్ హకీమ్ సాహెబ్ గారు ది.29-08-2024వ తేదీన రిజిస్ట్రేషన్ నిమిత్తం గుంటూరు రిజిస్ట్రారు కార్యాలయంకు వెళ్ళి పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజులకు సంబంధించిన లింకు దస్తావేజులు అయిన ద.నెం.లు 2687/1982, 2688/1982, 2689/1982, 2690/1982, 2691/1982, 2692/1982, 2011/1981, 3294/1972, దస్తావేజులును జిరాక్స్ కాపీలు తీయించుకుని రిజిస్ట్రారు ఆఫీసులోనికి వెళ్ళి చూసుకొనగా పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు లకు సంబంధించిన లింకు దస్తావేజులు కనిపించడం లేదు. కావున ఎవరికైననూ పైన తెలిపిన దస్తావేజులు దొరికిన యెడల సదరు దస్తావేజులను ఈ కింద తెలిపిన అడ్రసుకు సమాచారం అందించగలరని కోరుతున్నాము.

యడ్లపల్లి కోటేశ్వరరావు
అడ్వకేట్, గుంటూరు
ఫోన్ నెంబరు 9397107449

సిపిఎం సీనియర్ నాయకులు లాల్ అహ్మద్ మృతి




ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సిపిఎం మాచవరం మండల శాఖ సీనియర్ నాయకులు షేక్ లాల్ అహ్మద్ (75) అనారోగ్యంతో గురువారం తన స్వగ్రామమైన వేమవరంలో మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించగా లాల్ అహ్మద్ భౌతికకాయాన్ని సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు శుక్రవారం సందర్శించారు. భౌతికకాయంపై ఎర్రజెండాను కప్పి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతు సమస్యల పరిష్కారం కోసం, పంటలకు మద్దతు ధరల కోసం, సాగునీటి కోసం, కల్తీ విత్తనాల అరికట్టాలని సాగిన అనేక పోరాటాల్లో లాల్అహ్మద్ సుదీర్ఘకాలంపాటు చురుగ్గా పాల్గొన్నారని చెప్పారు. కార్మిక, ఉద్యోగ పోరాటాలకు మద్దతుగా నిలిచారన్నారు. సిమెంట్ కంపెనీలు ఫ్యాక్టరీలను నిర్మించే వరకూ వాటికి భూములిచ్చిన రైతులు సాగు చేసుకోవడానికి వీలు కల్పించాలని పోరాడారన్నారు. పులిచింతల నిర్వాసితులకు పరిహారం, ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు, సాగుభూమి కోసం జరిగిన పోరాటాల్లోనూ కీలకంగా వ్యవహరించాన్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు వి.బ్రహ్మనాయుడు, హుస్సేన్, కాశీ నాయక్, షేక్ వలి, జీవరత్నం, టి.శ్రీనివాసరావు ఉన్నారు.



ఉపాధ్యాయులకు యుటిఎఫ్ స్వర్ణోత్సవ క్రీడా, సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఒక చారిత్రాత్మక అవసరంగా 1974 ఆగస్టు 10న ఏర్పాటైందని, 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్‌లో కాకినాడ జిల్లాలో నిర్వహించే స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ స్వర్ణోత్సవాలు సందర్భంగా అన్ని జిల్లాల్లోని ప్రాంతీయ కేంద్రాల్లో ఉపాధ్యాయులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడుతూ 117 జీవో రద్దు చేయకుండా చేసిన టీచర్ సర్దుబాటు వల్ల ఉపయోగం అంతతమాత్రమేనని, పనిచేస్తున్న పాఠశాల నుండి సర్దుబాటు పేరిట 75 కిలోమీటర్ల పైగా పంపడం సమంజసం కాదని అన్నారు. సర్దుబాటు ముందు జరిగిన ఏ రకమైన డిప్యూటేషన్ లైనా రద్దు చేయాలనే రాష్ట్ర అధికారులు ఆదేశాలు అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించరాదని, బోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారథి మాట్లాడుతూ యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు పల్నాడు జిల్లాలో అత్యంత ఉత్సాహంగా జరుపుతామన్నారు. ఈనెల 14, 15 ,16 తేదీల్లో ప్రాంతీయ కేంద్రాలైన పిడుగురాళ్ల, వినుకొండ, చిలకలూరిపేట, గురజాల, నరసరావుపేటలో ఉపాధ్యాయులకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, క్యారమ్స్, చెస్, టెన్నికాయిట్, టగ్ ఆఫ్ వార్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా కోశాధికారి జె.వాల్యానాయక్, గౌరవాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులు ఎం.మోహనరావు, ఎభాగేశ్వరిదేవి, జిల్లా కార్యదర్శి ఎం.రవిబాబు, ఆర్.అజయ్ కుమార్, టి.వెంకటేశ్వర్లు, కె.ఉషాసౌరీరాణి, రాష్ట్ర కౌన్సిలర్లు షేక్ ఖాసింపీరా, ఎం.సుందర్రావు, ఆడిట్ కమిటీ సభ్యులు షేక్ జమాల్, మహమ్మద్, జిలాని, ఆంజనేయులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి మార్కెట్ యార్డులో నివాళులర్పిస్తున్న ముఠా కార్మికులు



క్రోసూరులో నివాళులర్పిస్తున్న సిపిఎం, ఇతర పార్టీలు, సంఘాల నాయకులు

సీతారాం ఏచూరి స్ఫూర్తితో వర్గ పోరాటాలు

సంతాప సభల్లో నాయకుల ఉద్ఘాటన - చిత్రపటానికి పూలమాలలేసి ఘన నివాళులు



ప్రజాశక్తి-చిలకలూరిపేట

కమ్యూనిజం భావజాలంతో పని చేయకుండా కమ్యూనిస్టు కాలేరని, మార్క్సిస్టులకు నిరంతరం అధ్యయనం ఉండాలని సీతారాం ఏచూరి నమ్మారని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అన్నారు. సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ స్థానిక పండరిపురంలోని ఆ పార్టీ కార్యాలయంలో సిపిఎం పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. తొలుత సీతారాం చిత్రపటానికి పూలమాలలేని నివాళులర్పించారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య తయారు చేసిన ఉద్యమ నాయకుల్లో సీతారాం ఏచూరి ఒకరని, 50 ఏళ్లపాటు అనేక కార్మిక, కర్షక ఉద్యమాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. సిపిఎం అగ్రనేతల్లో ఒకరైన మాకినేని బసవపున్నయ్య తన వారసునిగా సీతారాం ఏచూరిని ప్రకటించారని గుర్తు చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకోవడం, వాటికి అనుభవాన్ని జోడించి పోరాటాలు నిర్మించడం అవసరమని సీతారాం నొక్కి చెప్పేవారన్నారు. పార్లమెంట్‌లో ఆయన ఉండాలని అన్ని పార్టీల వారూ కోరుకునేవారని చెప్పారు. సీనియర్ నాయకులు పి.సుబ్బారావు, ఎన్.కాళిదాసు, బి.శంకరరావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి నిరంతర పోరాట యోధుడన్నారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా అందర్నీ కలుపుకొని పోయే వ్యక్తి అన్నారు. గుంటూరులో ఎస్ఎఫ్ఐ మహాసభ అనంతరం తన మోటారు సైకిల్‌పై హాస్పిటల్‌కు వచ్చి ఇంజెక్షన్ చేయించుకున్నారని కాళిదాసు గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో ఒక పెద్ద వటవృక్షం కూలిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. శ్రమ దోపిడీ ఉన్నంత కాలం వర్గ పోరాటాలు, ఉద్యమాలు ఉంటాయన్నారు. సీతారం ఏచూరి స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు నిర్మిద్దామని అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి పేరూరి రామారావు మాట్లాడుతూ ముందు తరాల నాయకుల ఉద్యమాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం టి.ప్రతాపరెడ్డి మాట్లాడారు.

ప్రజాశక్తి - క్రోసూరు

స్థానిక అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల సెంటర్‌లో సిపిఎం మండల కార్యదర్శి తిమిశెట్టి హనుమంతరావు అధ్యక్షతన సంతాప సభ జరిగింది. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జెఎన్‌యు లాంటి ఉన్నత విద్యాసంస్థలో చదివిన సీతారం ఏచూరి తన విద్యను సొంతానికి కాకుండా సమాజానికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో కమ్యూనిస్టుగా ఎదిగారని చెప్పారు. యుపిఎ-1 మేనిఫెస్టో రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారన్నారు. ప్రతి పౌరుడికీ కూడు, గుడ్డ, నీడ, విద్య, వైద్యం అందినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యమని ఆయన అన్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టం రూపకల్పనలో కీలకపాత్ర పోషించారని, ఇటీవల రైతు ఉద్యమం దేశవ్యాప్త ఉద్యమంగా ఎలా మారాలో దిశా నిర్దేశం చేశారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి పౌరుడు ముందుకు రావాలని కోరారని చెప్పారు. ప్రజల సమస్యలకు కారణమైన పెట్టుబడిదారీ వ్యవస్థ పోవాలని, సోషలిజమే ప్రత్యామ్నాయమని, అందుకు వర్గ పోరాటాలకు పదును పెట్టాలని దిశా నిర్దేశం చేశారని చెప్పారు. అనంతరం సీనియర్ నాయకులు ఎ.ఆంజనేయులు, బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు జి.శేఖర్ మాట్లాడుతూ లౌకిక శక్తులన్నీ కలిసి రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరాన్ని సీతారాం తెలియజేశారని అన్నారు. సభలో ఎ.బాలయ్య, కె.గోపీకృష్ణరెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, సిహెచ్.యెషయ్య, ఎం.పౌలు, జి.మహేష్, సుబ్బారావు, జి.చిన్నప్ప, వి.అనూష, ముస్తఫా, జె.పేతురు, టి.ఉదయ భాస్కర్, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదలలో సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి సంతాప సభ జరిపారు. ఆయన చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల వారు పూలమాలలేసి నివాళులర్పించారు. ప్రపంచంలోని గొప్ప కమ్యూనిస్టు నాయకుల్లో సీతారం ఏచూరి ఒకరని, ఆయన మరణం జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. నాయకులు కె.సాంబశివరావు, ఎం.వెంకటరెడ్డి, జి.జాలయ్య, పి.సైదాఖాన్, ఐ.వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సిహెచ్.నాగమల్లేశ్వరరావు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సీతారాం ఏచూరి మరణం దేశంలోని ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.హరిపోతురాజు అన్నారు. సిఐటియు సత్తెనపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సీతారాం ఏచూరి సంతాప సభ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముఠా కార్మికులు శుక్రవారం నిర్వహించారు. సభకు యార్డు ముఠా కార్యదర్శి ఎ.డేవిడ్‌రాజు అధ్యక్షత వహించారు. తొలుత సీతారం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హరిపోతురాజు మాట్లాడుతూ విద్యార్థి దశ ఉద్యమాల నుండి నిన్నటి రైతు వ్యతిరేక నల్ల చట్టాల రద్దు వరకు, మతోన్మాద శక్తుల ఆట కట్టించడానికి సీతారాం ఏచూరి ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రజల ఉద్యమాల కోసం తన పిహెచ్‌డిని, చదువును త్యాగం చేసిన మహానేత అని కొనియాడారు. ఎమర్జెన్సీ కాలంలో అరెస్టయి జైలుకెళ్లారని చెప్పారు. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా నిరాడంబర జీవితాన్ని గడిపారని చెప్పారు. సభలో జె.రాజ్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు. ఫణిదంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ షా మాట్లాడారు. ఆర్.పూర్ణ చంద్రరావు, కె.వెంకటేశ్వరరావు, పి.కోటేశ్వరరావు, షేక్ మాబు సుభాని, శివాజీ, ఇస్సాకు పాల్గొన్నారు.



ప్రజాశక్తి- మాచర్ల

వామపక్ష యోధుడు, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.మహేష్ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సంతాప సభలో సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సభకు కె.ఆదినారాయణ అధ్యక్షత వహించగా మహేష్ మాట్లాడుతూ భారత రాజకీయాల్లో పత్యేక స్థానం సీతారాంకు ఉందన్నారు. సీతారాం ఏచూరి పేరు వినగానే బాగా చదువుకున్న వ్యక్తి, ఆలోచనాపరుడు, వేల వ్యాసాలు, అనేక పుస్తకాలు రాసిన రచయిత, నిరంతరం కొత్త ఆలోచనలు చేసే వ్యక్తిగా గుర్తు వస్తారని చెప్పారు. అనేక రకాల సమస్యలను ఒకేసారి పరిష్కరించగల సామర్థ్యం ఏచూరి సొంతమన్నారు. కమ్యూనిజాన్ని భారతదేశ పరిస్థితులకు అనుకూలంగా అన్వయించుకుంటూ సంకీర్ణకూటమి ప్రభుత్వాల ఏర్పాటుకు కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయాల సాధనకు ఆయన స్ఫూర్తితో పోరాడదామన్నారు. సభలో నాయకులు వై.సురేష్, వెంకటరత్నం, శోభన్‌కుమార్, బి.శ్రీను, వెంకటరమణ, వి.వెంకట్రావ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

సీతారం ఏచూరి సంతాప సభ స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పలువురు పూలమాలలేసి నివాళు ర్పించారు. ప్రపంచ స్థాయి కమ్యూనిస్టు అయిన సీతారం ఏచూరి సామాన్య కార్యకర్తలతోనూ ఎంతో అప్యాయంగా ఉండేవారని అన్నారు. నాయకులు కె.హనుమంత్‌రెడ్డి, శివరామకృష్ణ, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, నవీన్, వెంకటప్పయ్య పాల్గొన్నారు.





ఏచూరి చిత్రపటానికి ఉండవల్లిలో నివాళులర్పిస్తున్న ఎం రవి తదితరులు



మంగళగిరి సిపిఎం కార్యాలయంలో ఏచూరికి నివాళిలో మాట్లాడుతున్న జెవి రాఘవులు



తెనాలి సిపిఎం కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఏచూరి మృతి ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరనిలోటు

ప్రజాశక్తి-తాడేపల్లి : సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వామపక్ష, లౌకికశక్తుల, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఘనంగా నివాళులర్పించింది. ఏచూరి సంతాప సభ శుక్రవారం ఉండవల్లి సెంటర్ రాజధాని డివిజన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మొదటి నుంచి ప్రశ్నించేతత్వం అలవర్చుకున్న ఏచూరి చివరి వరకు పాలకుల దుర్నీతిని ప్రశ్నిస్తూ అదే బాటలో పయనించారని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభల్లో ఆయనతో పాల్గొనే అవకాశం వచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని చెప్పారు. కార్యక్రమంలో రాజధాని డివిజన్ నాయకులు కె.జగదీశ్వరెడ్డి, వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఈమని రామారావు, సిహెచ్.సుందరరావు, బొజ్జా సుబ్బారావు, యు.పార్థసారధి, టి.బక్కిరెడ్డి, ఎస్.వెంకటనారాయణ, గాంధీ, పి.శివయ్య, ఒ.చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మృతి సందర్భంగా వివిధ గ్రామాల్లో పార్టీ పతాకాలను అవకతనం చేశారు. ఏచూరి మృతి పట్ల సీనియర్ జర్నలిస్టు, త్రినేత్ర పొడక్షన్స్ అధినేత గాదె నాగభూషణం, టిడిపి సీనియర్ నాయకులు కేళి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు జ్యోతిబసు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు.



మాట్లాడుతున్న ఎస్ వెంకట్రావు

జన నేతకు ఘన నివాళి

ప్రజాశక్తి - తాడేపల్లి :గొప్ప సిద్ధాంత వేత్త, నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేత, చివరి శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం పరితపించి కృషి చేసిన నాయకుడు సీతారాం ఏచూరి అని ప్రజాశక్తి బుక్ హౌస్ ఎడిటర్ ఎస్. వెంకట్రావు అన్నారు. తాడేపల్లి సుందరయ్య నగర్ లోని లీలా సుందరయ్య కళా వేదికపై ఏచూరి సంతాప సభ జరిగింది. తొలుత ఏచూరి చిత్రపటానికి వెంకట్రరావు పూలమాల వేశారు. అనంతరం మాట్లాడుతూ అధ్యయనం పోరాటం నినాదం స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమంలో నిలబడి జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీని కమ్యూనిస్టు కంచుకోటలాగా మార్చడంలో ఏచూరి కృషి గొప్పదని అన్నారు .దేశంలో మతతత్వ ధోరణులు, రాజ్యాంగ విలువల ధ్వంసం తదితర అనేక ప్రమాదాలపై వ్యతిరేకంగా రాజ్యసభ లో, ప్రజా క్షేత్రంలో నిరంతరం పోరాడిన వ్యక్తి ఏచూరి అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన పోరాటాన్ని కొనసాగించడమే ఏచూరికి ఇచ్చే నివాళి అని అన్నారు. సభలో ఏచూరిపై కళాకారుడు జగన్ గేయాన్ని ఆలపించారు. సభలో పార్టీ సభ్యులు, పలువురు సానుభూతి పరులు పాల్గొన్నారు.

వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

ప్రజాశక్తి - మంగళగిరి : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి, లౌకిక శక్తులకు తీరని లోటని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే నిజమైన నివాళి అని సిపిఎం సీనియర్ నాయకులు జేవి రాఘవులు అన్నారు. సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలియజేస్తూ శుక్రవారం మంగళగిరి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలో సంతాప సభ సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్ అధ్యక్షన నిర్వహించారు. ముందుగా సీతారాం ఏచూరి చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాఘవులు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నిరంతరం ప్రజా ఉద్యమాల్లో గడిపిన మహోన్నత వ్యక్తి ఏచూరి అని అన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్ మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను కూడ కట్టడంలో ఆయన పాత్ర అమోఘమని అన్నారు. సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి రామారావు, గుంటి కృష్ణ, ఎం చలపతిరావు, ఎస్ గణేష్, టి శ్రీరాములు, జె శివ భవన్ నారాయణ, కే శ్రీనివాసరావు, కే నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

ది వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నివాళి

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి ది వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వాకింగ్ రచ్చబండ వద్ద సంతాపం తెలియజేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వ రరావు, అధ్యక్షులు పి కోటేశ్వరరావు, ఏ శ్రీనివాస బాబు, రాజా తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో

ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనిస్ట్ మేధావి సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలియజేస్తూ ఆత్మకూరు గ్రామ సెంటర్లో ముసలి పకీరయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఏచూరి చిత్ర పటానికి సిపిఎం మంగళగిరి రూరల్ కార్యదర్శి ముసలి జ్యోతిబసు, గ్రామ శాఖ కార్యదర్శి వుద్దంటి దుర్గారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పకీరయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, ప్రతి పార్టీ సభ్యుడు, కార్యకర్త నిబద్ధత పనిచేయటమే సీతారాం ఏచూరి కి అర్పించే నిజమైన నివాళులని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పండల ప్రసాద్, వల్లభాపురపు సాంబశివరావు, గడ్డం అజయ్ కుమార్, చిట్టేల సీతారామాంజనేయులు పులివర్తి ప్రసాద్ ,కాంధ్రు ఆంజనేయులు, సిహెచ్ జాను బిట్రా రాంబాబు, గుద్దంటి కృష్ణ, వెంగళ రామారావు తదితరులు పాల్గొన్నారు.



చినకాకానిలో

చినకాకానిలో సిపిఎం నేత సీతారామ్ ఏచూరికి చిన కాకాని సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి జి బాబు వరప్రసాద్, నాయకులు వట్రం పూర్ణయ్య, విశ్రాంత ఉద్యోగి రాంబాబు, కాజా సాంబశివరావు, రెడ్డి శ్రీను, శామ్యూల్, శేఖర్ బాబు, ఆంధ్రప్రదేశ్ కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ ఏచూరి

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :స్థానిక చెంచుపేట సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరికి సిపిఎం తెనాలి ఏరియా కమిటి ఆధ్వర్యంలో పలు ప్రజాసంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. శుక్రవారం ఏచూరి చిత్ర పటానికి పార్టీ కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉపాధ్యక్షులు ములకా శివ సాంబి రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబు ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించ దగ్గ ముద్దు బిడ్డ సీతారాం ఏచూరి అని కొనియాడారు. పుచ్చలపల్లి సుందరయ్య తరువాత సిపిఎం పార్టీ అఖిల భారత కార్యదర్శిగా సీతారాం ఏచూరి ఎక్కువ కాలం బాధ్యతలు నిర్వహించారన్నారు. ఏచూరి బహు భాషా కోవిదుడు అని, ప్రపంచంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీల నాయకులతో సంబంధాలు ఉన్నాయని అన్నారు. ప్రపంచంలోని గొప్ప కమ్యూనిస్టు నాయకులలో ఏచూరి ఒకరని చెప్పారు. మన దేశంలో కార్మిక కర్షక ఐక్యత కోసం, ఐక్య కార్యాచరణ కోసం ఆయన ఎనలేని కృషి చేశారని అన్నారు. ఏచూరి లేని లోటు సిపిఎం కే కాకుండా అణగారిన వర్గాల ప్రజలకు తీరని లోటన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీకి మెజారిటి సీట్లు రాకుండా చేయడంలో ఏచూరి పాత్ర కీలకమైనదని రైతు సంఘం నాయకులు ములకా శివ సాంబి రెడ్డి అన్నారు. సిపిఎం ఏరియా కమిటి సభ్యులు షేక్ హుస్సేన్ వలి, పి జొనేష్, కె రవి కుమార్, మంగళగిరి వెంకటేశ్వర్లు, ఎన్ రాజ్య లక్ష్మి, బుద్ధిస్ట్ సొసైటీ రాష్ట్ర నాయకులు యంద్రపాటి అశోక్ కుమార్, ఐక్య ప్రజా చైతన్య వేదిక నాయకులు ఆర్ శివకృష్ణ, పోస్టల్ ఎంప్లాయీస్ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు తదితరులు ఘనమైన నివాళిలు అర్పించారు.



పొనుగుపాడులో

మహోన్నత విలువలున్న వ్యక్తి ఏచూరి

ప్రజాశక్తి - ఫిరంగిపురం : పొనుగుపాడు గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. సభకు ముందుగా సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్వలి ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పని చేసిన ఆయన ఆశయా లను ముందుకు తీసుకువెళ్లటమే వారికి ఇచ్చే నివాళులన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు టి వెంకయ్య, నరసింహ రావు, కోటేశ్వరరావు గ్రామ కార్యదర్శి జి వెంకటేశ్వరరావు వై నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల బాగు కోరిన నేత ఏచూరి

ప్రజాశక్తి - తాడికొండ : సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి కి సిపిఎం , సిపిఐ పార్టీలు శుక్రవారం నివాళులు అర్పిం చాయి. తాడికొండ బస్టాండ్ సెంటర్లో ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .పేద , బడుగు , బలహీన వర్గాలు, రైతు , వ్యవసాయ కార్మికుల కోసం ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఆయన ఆశయాలు కొనసాగించవలసిన ఆవశ్యకత మన అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కనగాల పూర్ణ చంద్రరావు, చింతల భాస్కరరావు, ఇమ్మడి రామారావు, జోజి, భద్రయ్య, సిపిఐ నాయకులు శివశంకరరావు, ఈశ్వరరావు, సత్యానందం పాల్గొన్నారు.



తాడికొండలో



డ్రోన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్, ఛైర్‌పర్సన్ రాధిక

డ్రోన్ ద్వారా దోమల మందు స్ప్రే

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘ పరిధిలో వివిధ ప్రాంతాలలో నిలువ ఉన్న నీటిపై లార్వా దశలో ఉన్న దోమలను నిర్మూలించేందుకు కిమోఫాస్ మందును డ్రోన్ సాయంతో చల్లించారు. పట్టణం లోని రజక చెరువుతో పాటు పలు ప్రాంతాలలో చేపట్టిన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బి.శేషన్న, ఎంహెచ్వో డాక్టర్ కె హెలెన్ నిర్మల పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివారావు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

భారీగా జరిమానాలు విధించిన బృందం

ప్రజాశక్తి - తెనాలి

విద్యుత్ విజిలెన్స్ అధికారుల బృందం శుక్రవారం ఆపరేషన్ సబ్ డివిజన్ పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గుంటూరు విజిలెన్స్ ఈఈ కెవిఎల్ఎన్ మూర్తి, ఆపరేషన్స్ ఈఈ వివి చిరంజీవి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 63 బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఆయా బృందాలు మొత్తం 5086 విద్యుత్ మీటర్లను పరిశీలించి అదనపు లోడు వినియోగంపై 206 కేసులు నమోదు చేసి రూ9.96 లక్షలు అపరాధ రుసుం విధించారు. విద్యుత్ చౌర్యంపై 8 కేసులు నమోదు చేసి రూ.1.30 లక్షలు అపరాద రుసుం విధించినట్లు డిఈఈ బి అశోక్ కుమార్ తెలిపారు. తనిఖీలలో అసిస్టెంట్ ఇంజనీర్ వసంతరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో శనివారం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఈఈ బి అశోక్ కుమార్ తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాల్సిందిగా కోరారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎపిజిఇఎపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై చేస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి, తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎపిజిఇఎ నాయకులు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని కోరారు. శుక్రవారం అసోసియేషన్ నాయకులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కొంతమంది ఉద్యోగులను గందరగోళం సృష్టించడానికి అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని కలెక్టర్‌కు తెలియజేశారు. రాష్ట్రసంఘం నుంచి బహిష్కరించబడిన వారు ఇలా చేయడం బాధాకరం అన్నారు. కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయిలో విచారిస్తాం అని చెప్పారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాష, జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కరిముల్లా షాఖాదిరి, జిల్లా ఉపాధ్యక్షులు విజయబాబు ,మురళి హుస్సేన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్నర్‌వీల్ క్లబ్ వితరణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

వరదభాధితుల సహాయార్ధం ఇన్నర్వీల్ క్లబ్ అఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో సిఎం రిలీఫ్ ఫండ్ కి రూ.లక్ష చెక్కుని పంచాయితీ రాజ్ చీఫ్ కమిషనర్ కలెక్టర్ కృష్ణతేజకి గురువారం అందజేసినట్లు ఆ సంస్థ ప్రెసిడెంట్ గట్టు సరోజిని శుక్రవారం తెలిపారు. ఇన్నర్వీల్ సభ్యులు, మంగళగిరి నుండి గోలి గోపాలరావు కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందచేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్నర్వీల్ అసోసియేషన్ మెంబర కోలా విజయలక్ష్మి, మెంబెర్స్ పార్సం విజయలక్ష్మి, గోలి గోపాలరావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దినోత్సవం

ప్రజాశక్తి - యడ్లపాడు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగారావుపాలెంలో హిందీ దినోత్సవ వేడుకను శుక్రవారం నిర్వహించారు. దేశ సమైక్యతకు హిందీ భాష దోహదపడుతుందని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవి.రామిరెడ్డి, హిందీ ఉపాధ్యాయులు ఎం.కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు డి.రామాంజనేయులు, శ్రీనివాసరావు, విజయశామ్యూల్ శైలజ, మేరీశౌరీలు, గ్రామపెద్దలు నంబూరు శివరామకష్ణయ్య, తోకల సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుపై 'అవగాహన'

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు గ్రామంలో ఉన్న సెయింట్ ఆన్స్ హైస్కూల్లో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తుపై అవగాహన అనే అంశంపై ఎస్ఐ వి.బాలకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వి.బాలకృష్ణ మాట్లాడుతూ మంచి, చెడు అలవాట్లు. క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్. భవిష్యత్తు ప్రణాళిక. లక్ష్యాన్ని నిర్దేశించుకోవటం, జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవడం వంటి వాటిపై అవగాహన కల్పించారు. భవిష్యత్తును నిర్ణయించుకునే దశ. రోడ్డు ప్రమాదాల గురించి. డ్రగ్స్ గురించి ప్రత్యేకంగా వివరించారు. ఆడపిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి మహిళా పోలీసుతో తెలియపరిచారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ హైస్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ రోజా, స్కూల్ టీచర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అచ్చంపేట

విజయవాడలోని వరద బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించాలంటూ పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు చల్ల అనుపకళ పదివేల రూపాయల చెక్కును స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా బీసీ కమిటీ సభ్యులు నల్ల మేకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధికి రూ.2 లక్షలు

ప్రజాశక్తి - తుళ్లూరు

వరద బాధితుల సహాయార్ధం రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం నేలపాడు గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి రాజ్యలక్ష్మి,మన్నె లక్ష్మణరావు(యుఎస్ఎ)కుటుంబ సభ్యులు రూ.2 లక్షలు సాయం అందించారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ద్వారా ఒక్కక్కరు రూ.లక్ష చెక్కును సిఎం సహాయనిధికి అందించారు.

దేవస్థానానికి బంగారు హారం

ప్రజాశక్తి - అమరావతి

అమరావతిలోని శ్రీఅమరేశ్వర స్వామి వారి దేవస్థానంలోని అమ్మవారికి గుంటూరు శ్రీషిరిడి సాయిబాబా వెజిటబుల్స్ హోల్సేల్ మర్చంట్స్ అధినేత అడపా బృహస్పతిరావు, పార్వతి దంపతులు 39 గ్రాముల బంగారం మామిడి పిందెలహారం బహుకరించారు. హారం రూ.2 లక్షలా30 వేలు ఉంటుందని అధికారి వి.గోపి తెలిపారు.

17 నుండి స్కూళ్లు, అంగన్‌వాడీల్లో డీవార్మింగ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాల బాలికల ఆరోగ్యకరమైన ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపే నులిపురుగుల నివారణ కోసం ఈ నెల 17న జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలో డీవార్మింగ్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. 1-19 ఏళ్ల వయసు వారందరికీ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నామన్నారు. ఆరోజు తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా స్కూళ్లకు పంపించాలన్నారు. ఆగిన పిల్లలకు సెప్టెంబరు 20న ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. సంబంధిత తేదీల్లో ఏఎన్ఎం సమక్షంలో ప్రతి విద్యార్థికి అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ, ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. పిల్లలకు పోషకాలు అందకుండా చేసే నులిపురుగులను నివారించినప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు.

కలెక్టర్ విస్తృత పర్యటన, తనిఖీలు

ప్రజాశక్తి - కారంపూడి

పల్నాడు జిల్లా కలెక్టర్ శుక్రవారం కారంపూడిలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. స్కూలులో విద్యార్థుల హాజరుతో పాటు ఎంతమందికి భోజనాలు చేశారని ప్రధానోపాధ్యాయులను అడగ్గా పొంతనలేని సమాధానాల్విడంతో కలెక్టర్ మండిపడ్డారు. ప్రధానోపాధ్యాయునిపై వచ్చిన ఆరోపణలపై వెంటనే రికార్డులను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి నీ ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలు వివరాలు అడిగి



తెలుసుకున్నారు.అనంతరం కారంపూడి మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి వో గబ్రు నాయక్, మండల రెవెన్యూ అధికారి ప్రసాద్ మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పురుగుమందు అతివాడకంతో ఆహార పదార్థాలు విషపూరితం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

పంటలపై విచక్షణారహితంగా పురుగుమందుల వాడకం వల్ల ఆహార పదార్థాలు విషపూరితమై అనేక రోగాలకు కారణమవుతున్నాయని మండల వ్యవసాయాధికారిణి ఎం.అరుణ అన్నారు. మండలంలోని నార్నెపాడు గ్రామంలో వరి పంటలో పొలంబడి కార్యక్రమంలో ఆమె పాల్గొన్ని రైతులతో మాట్లాడారు. ఈ పొలంబడి కార్యక్రమాలు 14 వారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంటలపై విచక్షణ రహితంగా పురుగుమందులు వాడడం వలన అవి మనుషులపై దుష్ప్రభావాలు చూపి అనారోగ్య భారిన పడతారన్నారు. రైతులు శాస్త్రవేత్తలు సిఫార్సు వేరకు ఎరువులు, పురుగు మందుల వాడకం చేయాలన్నారు. ఆరోగ్యకరమైన పంటను పండించడం, పొలంలో ఉండే మిత్ర పురుగులను సంరక్షించడం, క్రమం తప్పకుండా పొలాన్ని పరిశీలించడం, రైతులు పంటల అవరణాన్ని అర్థం చేసుకొని స్వయంగా నిర్ణయం తీసుకునే విధంగా నైపుణ్యాన్ని సంపాదించడమే పొలంబడి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కెఎల్.ప్రియాంక రైతులు పాల్గొన్నారు.

ప్రత్తి పంట పరిశీలన

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేసే పత్తిపంటను, రసాయన వ్యవసాయం చేసే పత్తి పంటను పల్నాడు జిల్లా డిపిఎం అమల కుమారి శనివారం పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వేసిన పంట ఆరోగ్యకరంగా ఉందన్నారు. 30 రకాల పీఎండీఎస్ వేయడం వల్ల భూమి గుల్లపారుతుందన్నారు. అందువల్ల నేలకు తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. ప్రత్తి నాణ్యత పెరుగుతుందన్నారు. భూమిలో వానపాముల సంఖ్య స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి, పాల్గొన్నారు.

చిన్న సినిమాల విడుదలకు ప్రభుత్వం సహకరించాలి

ప్రజాశక్తి - తెనాలిరూరల్

సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన టెంట్ థియేటర్‌లలో తెలుగు సినిమాలను రాష్ట్రంలో ఉన్న 1104 మండలాల్లో ప్రదర్శిస్తే చిన్న సినిమాలన్నీ విడుదలకు నోచుకుంటాయని మాఎపి వ్యవస్థాపక అధ్యక్షులు, సిని దర్శకులు దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ 24 విభాగాల యూనియన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మాఎపి కార్యనిర్వాహక సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం టికెట్ ధర రూ.50తో అన్ని మండల కేంద్రంల్లోనూ అలాగే మేజర్ పంచాయితీలలో చిన్నసినిమాలను ప్రదర్శించడానికి ముందుకువచ్చిన ఔత్సాహికులకు, చిన్న డిస్ట్రిబ్యూటర్లకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. దీర్ఘకాలంగా వందలకొద్దీ చిన్నసినిమాలకు ప్రదర్శనకు థియేటర్లు లేక విడుదలకు నోచుకోకుండా ప్రదర్శనలు నిలచిపోయాయని విచారం వ్యక్తం చేశారు. చిన్న సినిమాలకు ఒక వారం అవకాశం కల్పించే విధంగా యూనియన్లతో చర్చలు జరపాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నటులు మిలటరీ ప్రసాద్, అమీర్ చౌదరి, బసవయ్య పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో తిరుమల ఇంజనీరింగ్ విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన జెన్ ట్రీ ల్యాబ్స్ కంపెనీ ఈనెల 15 నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ఏడుగురు ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి.నారాయణ శుక్రవారం తెలిపారు. ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాలలో వివిధ బ్రాంచ్‌లకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొనగా కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్ఆర్ ఇంటర్వ్యూలలో 7గురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శిక్షణ కాలంలో వార్షిక వేతనం రూ.3 లక్షలు చెల్లించేట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ ప్రఖ్యాత కంపెనీలు తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాల విద్యార్థులు ఎందరో కొలువులు సాధించి ఆయా కంపెనీలలో ప్రతినిధులుగా ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల నుండి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు కొలువులు సాధించి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడ్డారన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం సాంబశివరావు, కళాశాల చైర్మన్ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తదితరులు విద్యార్థులను అభినందించారు.

సీఎం నిధికి ఎస్ఆర్ఎం విరాళం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్: వరద బాధితుల సహాయార్థం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రోఫెసర్ చాన్సలర్ పి.సత్యనారాయణన్ సిఎం సహాయ నిధికి రూ.3కోట్ల విరాళాన్ని అందజేశారు. శుక్రవారం సాయంత్రం అమరావతి సచివాలయంలో సిఎం చంద్రబాబును కలిసిన చెక్కును అందజేశారు. రాష్ట్రంలో వరద బాధితులకు బాసటగా ప్రభుత్వం చేపడుతున్న సహాయ చర్యలు ప్రశంసనీయమన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి

ప్రజాశక్తి కారంపూడి

గురువారం ఆకస్మికంగా మరణించిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ అగ్రనేత, అలుపెరగని యోధుడు ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సీతారాం ఏచూరి కి కారంపూడి లోని సిపిఐ పార్టీ కార్యాలయం లో కారంపూడి మండల సిపిఐ నాయకులు. మండల కార్యదర్శి షేక్. సైదా ఘనంగా నివాళులు అర్పించారు.దేశానికి ఆయన చేసిన సేవలు గుర్తు చేసి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, కారంపూడి మండల సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య, పెద్ద కొదమ గుండ్ల సిపిఐ కార్యదర్శి మేకపోతు చిన్నకోటిరెడ్డి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు ఏకే నాగమణి, ఎస్ శశిదేవి, కే మణిదీప్ ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు గారు మొదలగువారు పాల్గొన్నారు.

నేడు పలుచోట్ల విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి- మాచర్ల

నేడు రెండోవ శనివారంనాడు మెయింటినెన్స్ కోసం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మాచర్ల డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఓఎస్డి ఏ.రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 132/33 కె.వి మాచర్ల 132/33 కెవి గుండ్లపాడు సబ్ స్టేషన్ పరిధిలోగల మాచర్ల టౌను, మాచర్ల మండలం, దుర్గి మండలం మరియు వెల్దుర్తి మండల పరిధిలోగల అన్ని గ్రామాలలో నేడు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. 33 కె వి ఫీడర్స్ పరిధిలో లైన్స్ మెయింటినెన్స్, ట్రీ బ్రాంచెస్ కటింగ్, సబ్ స్టేషన్ మెయింటినెన్స్, రోడ్డు వైడెనింగ్ పనులు జరుగుతుందని, ఆ ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించవలసిందిగా కోరారు.

ప్రజాశక్తి పెదకూరపాడు

మండలంలోని గ్రామాల్లో విద్యుత్ మరమ్మతు కోసం శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నట్లు పెదకూరపాడు మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రామకష్ణ ఒక ప్రకటన శుక్రవారం తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజాశక్తి-ఈపూరు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ గాంధీ బాబు శుక్రవారం తెలిపారు. మండలంలోని ఈపూరు, ముప్పాళ్ళ,కొచ్చర్ల, ఊడిజర్ల విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో లైన్లలో మరమ్మతుల కారణంగా ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. వ్యవసాయ అవసరాల కోసం తెల్లవారుజాము మూడు గంటల నుండి ఉదయం 8 గంటల వరకు అనంతరం మధ్యాహ్నం మూడు నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు ట్రెజరీ కార్యాలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి పెదకూరపాడు

స్థానిక ట్రెజరీ కార్యాలయానికి శనివారం పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేయనున్నట్లు ఎడ్యుకేషన్ ఇన్ఫ్రా డిపార్ట్మెంట్ కార్పొరేషన్ ఏఈ ఎం.నాగేంద్ర తెలిపారు. రూ.కోటీ 8 లక్షలతో బిల్డింగు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ బిల్డింగ్‌కు దాతలు స్థలాన్ని ఇచ్చినట్లు వివరించారు.

వరద నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి



మాట్లాడుతున్న అజయ్ కుమార్

ప్రజాశక్తి -పెదనందిపాడు

గత నెల చివరిలో కురిసిన భారీ వర్షానికి జిల్లాలో సుమారు 50వేల మంది రైతుల లక్ష ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, ఈ వరద నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్ డిమాండు చేశారు. శుక్రవారం పెదనందిపాడుతేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు అధ్యక్షతన రైతు సంఘం మండల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు కె.అజయ్ కుమార్ మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల జిల్లాలో పెద్ద ఎత్తున పంటలు నష్టపోయి రైతులు దెబ్బ తిన్నారన్నారు. వరి పంటకి రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరాకు రూ.పదివేలు నష్టపరిహారం ప్రకటించిందని, కనీసం రూ.30వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. వరి రైతులు ప్రత్యామ్నాయ పంటలు పండించే పరిస్థితి లేకపోయినా కనీసం వాణిజ్య పంటలకైనా రూ.40 వేలు నష్టపరిహారం, ఉద్యానవన పంటలకు రూ.లక్ష నష్టపరిహారం ఇవ్వాలని డిమాండు చేశారు. గత మూడు సంవత్సరాల నుండి వ్యవసాయ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న దృష్ట్యా రైతులకు, కౌలు రైతులకు రూ.రెండులక్షలు బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని కోరారు. అదేవిధంగా సుదీర్ఘకాలంగా జిల్లాలో పంట కాల్వలు పూడికతీత పనులు చేపట్టక పోవడం వలన వరద ప్రభావం ఎక్కువ అవుతోందని వాపోయారు. లస్కర్ల ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం వల్ల సాగునీటి కాల్వల నిర్వహణ సరిగా లేదన్నారు. వ్యవసాయ బోరులకు స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రక్రియను ఆపాలన్నారు. ఎత్తిపోతల పథకాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని కోరారు. రైతులు పాసు పుస్తకాల జారీ ప్రక్రియ సుదీర్ఘకాలం నుండి పెండింగ్లో ఉందని, ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. కౌలు రైతులకు భూయజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇచ్చి, పంట రుణాలు ఇతర ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని కోరారు. రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటశివరావు మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయ రంగ సమస్యలపై, రైతుల వద్ద నుండి సంతకాల సేకరణ చేపట్టి, రేపటి నుండి గ్రామ సచివాలయాలలో వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందని, ఇందులో రైతు సోదరులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. నల్లమడ వాగు ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని కోరారు. మండలంలోని అన్ని పంట కాల్వల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ముందుగా పెదనందిపాడు రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జంపని రామారావు, దొప్పలపూడి రమేష్ బాబు, పోపూరి సుధీర్, కాపు వెంకట సుబ్బారావు, కన్నెగంటి చంద్రరావు, గద్దె నాగమల్లీశ్వరరావు, పి భువనేశ్వరి, ఎం.లక్ష్మి, షేక్షమీ, ఎల్.భాస్కరరావు, కొమ్మలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మునిగిన పంటపొలాల పరిశీలన

ప్రజాశక్తి-పెదకాకాని: పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో వరదలకు పూర్తిగా నష్టపోయిన పంటను రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జొన్న శివశంకర్, కంచుమాటి అజయ్ కుమార్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, సిఐటి నాయకులు నన్నపనేని శివాజీ, రైతు సంఘం మండల నాయకులు సాంబిరెడ్డి, వెంకటరెడ్డి పరిశీలించారు. అనంతరం నంబూరు సచివాలయంలో వినతిపత్రం సమర్పించారు. వరదల నష్టాన్ని జాతీయ విపత్తు ప్రకటించి నిధులు మంజూరు చేయాలని కోరారు. వరదలకు నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు పంట రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని, తిరిగి మరలా రుణాలు ఇవ్వాలని, ఉచిత విత్తనాలు, సబ్సిడీ మీద ఎరువులు, పురుగుమందులు అందజేయాలని, గండ్లు పడిన కాల్వలను వెంటనే పూడ్చి, తోటికాడను, జంగిలను తొలగించాలని, వ్యవసాయ పంపు సెట్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండు చేశారు.


పెదకాకానిలో పంట పొలాల పరిశీలన

వరద బాధితులకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, బీసీ సంక్షేమ సంఘ నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ నగరంలోని వరద ముంపుకు గురైన విజయవాడ పాత రాజరాజేశ్వరి పేటలో బియ్యం పంపిణీ చేశారు. 500 కుటుంబాలకి ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం బస్తాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, కొల్లూరు హనుమంతరావు, గోపాల రాజ్ కిరణ్, కాగితాల స్వాతి గౌడ్, కొల్లి బాలాజి, కాట్రు ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కారణంగా ఆర్టీసీకి నష్టం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అధిక వర్షాలు కారణంగా తెనాలి ఆర్టిసి దినసరి ఆదాయంలో రూ.3.16 లక్షలు నష్టం వాటిల్లినట్లు డిపో మేనేజర్ ఎ రాజశేఖర్ శుక్రవారం పత్రిక ప్రకటన విడుదలచేశారు. తెనాలి డివిజన్ వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు ప్రయాణికుల శాతం తక్కువైనా ఆయా రూట్లలో బస్సులను యధావిధిగా నడిపినందున ఆర్టిసి నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందన్నారు. డిపో అసిస్టెంట్ మేనేజర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సమస్యాత్మక రూట్లలో స్వయంగా ప్రయాణించి ప్రయాణికులకు బస్సు సౌకర్యం కల్పించారన్నారు. ప్రయాణికులకు ఆటంకం లేకుండా తెనాలి నుంచి యథావిధిగా అన్ని రూట్లలో బస్సులు నడిచాయని పేర్కొన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

వరగాని సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వరగాని అబ్బినేనిగుంటపాలెం, గోరిజవోలు గుంటపాలెం, రావిపాడు, గోగులమూడి గ్రామాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నము 2 గంటల వరకు విద్యుత్ లైన్ల మరమ్మతు, ట్రీ కటింగ్ పనుల నిమిత్తం విద్యుత్ నిలిపి చేయబడుతుందని విద్యుత్ ఏఈబి వీరాంజనేయులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - పెదకాకాని



పెదకాకాని సుందరయ్య కాలనీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం అభినందనీయమని సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. పెదకాకాని సుందరయ్య కాలనీలో శుక్రవారం రాజరాజేశ్వరి మెమోరియల్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఇటీవల వరదలు, అధిక వర్షాల కారణంగా కాలనీ ముంపునకు గురై ప్రజలు పునరావాస కేంద్రాలకు చేరిన సంగతి విదితమే. వైద్య శిబిరం ఏర్పాటు సందర్భంగా సుందరయ్య కాలనీలో సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ కాలనీలోని ప్రజలందరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, కాలనీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి అన్ని రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసిన ఆసుపత్రి నిర్వహకులకు అభినందనలు తెలియజేశారు. డాక్టర్ ఎస్.హనుమంతరావు, డాక్టర్ కె. రామలింగేశ్వరరావు, డాక్టర్ బి మనోజ్ కుమార్, సిబ్బంది ఎం.మదన్మోహన్ ఎస్.సౌమ్య సిహెచ్ అయ్యప్ప డి.నాగేశ్వరరావు వై.లక్ష్మి జిపద్మ, ఎం.హైమావతి, బి.చక్రవర్తి, జె.సుబోధి, ఎం రాహేలు, ఎం.శివ, కళ్యాణిలు వైద్యసేవలందించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు బురదగుంట సాంబయ్య, ఉల్లంగుల శివయ్య పాల్గొన్నారు.

పిఎఎస్లో ముగిసిన ఎంప్లాయ్‌బిలిటీ స్కిల్స్ ట్రైనింగ్



ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

పెదనందిపాడు పిఎఎస్ కళాశాలలో డిగ్రీ, ఎమ్సిఎ విద్యార్థినీ, విద్యార్థులకు ఏపీ ఎస్ఎస్‌డిసి ద్వారా బెంగుళూరు ఉన్నతి ఫౌండేషన్ వారు ఆగస్టు 5 నుండి ఈ నెల 13 వరకు నిర్వహించిన ఎంప్లాయబిలిటీ స్కిల్స్ ట్రైనింగ్ ముగిసింది. కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వీరరాఘవయ్య, ఎన్సిసి అధికారి డాక్టర్ పాతూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ ఎస్ఎస్‌డిసి వ్యవస్థాపక కోఆర్డినేటర్ డి.రమేష్ ట్రైనింగ్‌లో పాల్గొన్న విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు ఓరల్ కమ్యూనికేషన్, స్కిల్ యెన్ హెన్స్మెంట్ మాడ్యూల్, పబ్లిక్ స్పీకింగ్, ఈ న్యూస్ పేపర్ రీడింగ్, వర్డ్ బేస్డ్ లెర్నింగ్, విజువల్ కాంప్రెహెన్షన్, లైఫ్ స్కిల్స్, ఈ లెర్నింగ్ మీద నెల రోజుల పాటుట్రైనింగ్ ఇచ్చామన్నారు. కళాశాలలో ఎపిఎస్ఎస్‌డిసి వ్యవస్థాపక కో-ఆర్డినేటర్‌గా పని చేసిన శ్రీ డి.రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసిన మాట్లాడారు. కళాశాలలో చదువుచున్న డిగ్రీ మరియు ఎమ్సిఎ విద్యార్థినీవిద్యార్థులకు ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో నేర్చుకొన్న జాబ్ స్కిల్స్ వారికీ ఎంతోగానో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. ట్రైనర్స్ శ్రీ గోవింద్, కుమారి గాయత్రిలు మాట్లాడుతూ గడిచిన నెలరోజులుగా విద్యార్థులకు నేర్పించిన జాబ్ స్కిల్స్ గురించి వివరిస్తూ ఫైనల్ ఇయర్ విద్యార్థులను బెంగుళూరు ఉన్నతి యూనెక్స్ట్ వెబ్ సైట్‌లో రిజిస్టర్ చేయించామని, తద్వారా వారికి వివిధ కంపెనీల ఉద్యోగావకాశాలు డైరెక్ట్‌గా వారి మెయిల్స్‌కి పంపిస్తారని అన్నారు. స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు పిఎఎస్ కళాశాలను ఎంపిక చేసినందుకు ఏపీ ఎస్ఎస్‌డిసి నాన్ టెక్నికల్ ఆఫీసర్ పి.వనజకు కళాశాల వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ కె.ప్రతాప్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ ఆవశ్యకతను వివరిస్తూ కళాశాల పాలకవర్గం రాబోవు రోజుల్లోనూ ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులకు అందించి వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు.



నోట్ పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ నుండి వచ్చిన నోట్ పుస్తకాలు, పెన్సిల్స్, షార్పనర్స్, ఎరైజర్స్‌ను టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. 15వ వార్డులోని బాప్టిస్ట్ పేట మున్సిపల్ స్కూలులో స్థానిక నాయకుల ద్వారా శుక్రవారం పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోలుమట్ల ప్రేమ్ కుమార్ , నియోజవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వెలగపాటి విలియం, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి కొదమల సురేష్ (సైమన్), 15వ వార్డు పార్టీ ప్రధాన కార్యదర్శి మాతంగి రవి కిరణ్, రావూరి విజయ్ నంద్, పల్లె ప్రకాష్, కట్టేపోగు దాస్, నూతక్కి ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలి

ప్రజాశక్తి -తెనాలి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలను మానుకోవాలని ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండు చేసింది. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం సమితి నాయకులు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై నిరసన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ ఎస్టీ వర్గీకరణను సమర్థిస్తూ ఇచ్చిన తీర్పు సరైంది కాదని, ఎస్సీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు కులాలవారీగా అమలు చేసుకోవచ్చు అన్న తీర్పు రాజ్యాంగబద్ధమైనది కాదని, దీనిని నిలుపుదల చేయాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ అంజనా సింహకు బృందం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కంచర్ల కోటేశ్వరరావు. పిల్లి ప్రేమ రాజ్, గుమ్మడి రవిరాజు, బొనిగల ప్రవీణ్, పి.చైతన్య, కారుమంచి సునీల్ సందీప్, చేబ్రోలు కిషోర్, గాలి వెంకట్, పి ప్రభాకర్ యనమద్రి శ్యామ్, పి రమణయ్య పాల్గొన్నారు.

పిల్లల్లో రక్తహీనత ప్రమాదకరం


ప్రజాశక్తి - దుగ్గిరాల

రక్తహీనత బారిన పడిన పిల్లలు చదువు లో ఆటపాటల్లో రాణించలేరని దుగ్గిరాల పీహెచ్సీకి చెందిన డాక్టర్ ఇందిరా తెలిపారు .పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండటానికి నులిపురుగుల నివారణకు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండలంలోని ఉపాధ్యాయులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్స్ అందజేశారు. ఈనెల 17వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించనున్నారు. ఆరోజు పిల్లలు వచ్చేలా చూడాలని కోరారు. ఆరోజు రాని పిల్లలకు తిరిగి 25వ తేదీన టాబ్లెట్స్ ఇవ్వాలన్నారు. పిల్లలకు రక్తహీనత భవిష్యత్తులో తీవ్ర అనారోగ్యానికి దారితీస్తుందని, నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ నులిపురుగులు టాబ్లెట్లు వేయాలని కోరారు. ఇన్‌చార్జి ఎంపిపి షేక్ షబానా, ఇన్‌ఛార్జి ఎపీడీవో పి.శ్రీనివాసరావు, ఎంఈఓ 2 లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.5 లక్షలు విరాళం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి చెందిన వైసిపి నేత, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు శుక్రవారం సచివాలయంలోని 4వ బ్లాక్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి వరద బాధితులకు రూ.ఐదు లక్షలు సహాయం అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు విరాళాలు అందజేసిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.



ర్యాగింగ్ జరిగితే సహించం : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి




విద్యా సంస్థలోల జూనియర్లను సీనియర్లు ర్యాగింగ్ చేస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి ఎస్.సతీస్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక చౌడవరం ఆర్‌విఆర్ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక సదస్సులో ఆయన ప్రసంగించారు. ఎస్‌పి మాట్లాడుతూ ర్యాగింగ్ వలన జరిగే నష్టాలను, భవిష్యత్తును సవివరంగా విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకి ఎదగాలని ఎంతో ఆశ పెట్టుకున్న మీ తల్లిదండ్రులు కల నెరవేర్చేలా ఉండాలన్నారు. ఎపి ర్యాగింగ్ నిషేధ చట్టం 1997 ప్రకారం ఏ విద్యాసంస్థ లోపల లేదా వెలుపల ర్యాగింగ్ నిషేధించబడినదని అలాంటి ర్యాగింగ్ వల్ల చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని అదే సమయంలో కళాశాల నుండి సస్పెన్షన్ కూడా గురి అవుతారని తెలియజేశారు అనంతరం పలువురు విద్యార్థినీ విద్యార్థులు అడిగిన సందేహాలను నివత్తి చేశారు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ, జిల్లా లీగల్ లిటరసీ ఆధారటీ కార్యదర్శి లీలావతి, డైరక్టర్ కె.రవీంద్ర తదతరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి


మాట్లాడుతున్న మస్తాన్ వలి

ప్రధాని మోడీ ఆధ్వర్యంలో ఎన్‌డిఏ ప్రభుత్వం తలపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి సందేశాలను పంపే కార్యక్రమాన్ని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు. మెయిల్ ద్వారా ఈ చట్ట సవరణ వ్యతిరేక సందేశాలను పంపుతున్నట్టు ఆయన తెలిపారు. భారత జాతిని చీల్చేటువంటి ఈ చట్టం వల్ల ఎన్నో ఇబ్బందులు వస్తాయన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి ఉన్న అధికార,ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ చట్టసవరణను అడ్డుకోవాలన్నారు.


చెక్కును సిఎం చంద్రబాబునాయుడుకి అందచేస్తున్న భాష్యం రామకృష్ణ తదితరులు


వరద బాధితులకు భాష్యం రూ.4 కోట్ల విరాళం

ప్రజాశక్తి-గుంటూరు

ఇటీవల సంభవించిన వరదల కారణంగా సర్వం కోల్పోయిన విజయవాడ వరద బాధితులను ఆదుకోవటానికి భాష్యం విద్యాసంస్థలు రూ.4 కోట్లు విరాళం అందచేసింది. విరాళం చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడికి శుక్రవారం వెలగపూడిలోని సచివాలంలో భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ భాష్యం హనుమంతరావు, భాష్యం రామకృష్ణ తనయుడు సాకేత్‌రామ్ చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు భాష్యం ఛైర్మన్ రామకృష్ణ చూపిన చొరవ అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణను ముఖ్యమంత్రి అభినందించారు. రామకృష్ణ మాట్లాడుతూ తన పిలుపు మేరకు స్పందించి, సహకరించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

వరద బాధితులకు తులసి సీడ్స్ రూ.కోటి విరాళం

ప్రజాశక్తి-గుంటూరు


సిఎంకు చెక్కు అందచేస్తున్న తులసి రామచంద్రప్రభు, తులసి యోగీష్ తదితరులు

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవటానికి తులసి సీడ్స్ రూ.కోటి విరాళం అందచేసింది. తులసి సీడ్స్ ఛైర్మన్ తులసి రామ చంద్రప్రభు, ఆయన కుమారుడు తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగిష్ శుక్రవారం సిఎం చంద్రబాబునాయుడిని కలిసి కోటి రూపాయాల చెక్కును అందించారు. అదే విధంగా ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య రూ.రెండు లక్షలు అందజేశారు. తులసి గ్రూప్ ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం రూ.5,43,000లు తులసి గ్రూపు సంస్థలలో ఒకటైన 'డైహార్డ్ డైస్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రొడక్షన్ మేనేజర్ పచ్చా వాసుదేవ్ ద్వారా సిఎంకు అందించారు. 2009లో కూడా కర్నూలు వరద బాధితుల సహాయార్థం 50 లక్షల విరాళాన్ని తులసి సీడ్స్ అందజేసిందని ప్రకతి వైపరీత్యాలు సంభవించినపుడు తమవంతు సహాయాన్ని అందజేయటానికి తులసి సీడ్స్ ముందుంటుందని తులసి రామచంద్ర ప్రభు తెలియజేశారు.

గుంటూరులో రేపు యుటిఎఫ్ క్రీడా, సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) స్వర్ణోత్సవాలలో భాగంగా జిల్లా లోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 15న క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహి స్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ యం.హనుమంతరావు తెలిపారు. పోటీల పోస్టర్‌ను శుక్రవారం యుటిఎఫ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి యం.కళాధర్ మాట్లాడుతూ స్థానిక అరండల్‌పేట 10/3లోని పిచ్చుకల గుంటలో ఉదయం 9 గంటలకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్-ఎస్ ప్రసాద్ చేతులమీదుగా ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు పాల్గొంటా రన్నారు. అలాగే సాంస్కృతిక పోటీలు బ్రాడీపేట 2/6లోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహి స్తామన్నారు. కావున ఉపాధ్యాయులు పోటీల్లో పాల్గొనాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో యుటిఎఫ్ జిల్లా నాయకులు జి.వెంకటేశ్వర్లు, సిహెచ్. ఆదినారాయణ, యు.రాజశేఖరరావు, కె.ప్రేమ్‌కుమార్, కె.ప్రభూజీ, ఎండి.షకీలా బేగం, బి.ప్రసాద్, గోపయ్య, పిడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

17 నుండి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ఈనెల 17 నుండి అక్టోబరు 1వ తేదీ వరకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సంబంధిత శాఖలు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేస్తూ శుభ్రతను, పరిశుభ్రతను పెంపొందించటం, అవగాహన కల్పించే లక్ష్యంతో పాటు, పారిశుధ్య కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. సెప్టెంబరు 17 వ తేదీ నుంచి అక్టోబరు 1వ తేది వరకు పక్షం రోజులు కార్యక్రమాలు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించాలన్నారు. గుంటూరు నగరపాలక సంస్థతో పాటు, ఎంటీఎంసీ, పొన్నూరు, తెనాలి మున్సిపాల్టీలలో కార్యక్రమాల నిర్వహణను జిఎంసి అడిషనల్ కమిషనర్ నోడల్ అధికారిగాను, గ్రామాల్లోను అన్ని పంచాయితీలలో కార్యక్రమాలను జిల్లా పంచాయతీ అధికారి నోడల్ అధికారిగా పర్యవేక్షించాలన్నారు. 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించాలన్నారు. పక్షం రోజుల్లో నిర్దేశించిన కార్యక్రమాలు ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ పెద్ది రోజా, జిఎంసి అదనపు కమిషనరు రాజ్యలక్ష్మీ, జిల్లా పంచాయితీ అధికారి శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నగర కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు


17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని గుంటూరు నగరంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో విజయవంతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాదిపతులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో గుంటూరు నగరంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమ అమలుపై విభాగాధిపతులు, ఇతర అధికారులతో సమావేశం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ సంకల్పంతో ప్రవేశ పెట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా 17వ తేదీ నుండి 15 రోజుల పాటు ప్రతి రోజూ వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల్లో స్వచ్ఛతపై అవగాన కల్గించడం, ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎస్ఈ ఎం.శ్యాంసుందర్, సిటి ప్లానర్ డి.రాంబాబు, ఎంహెచ్ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జాతీయ నేత సీతారాం ఏచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు : సిపియం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ నగరంలోని పలు ప్రాంతాల్లో సంస్మరణ క్యార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ సభ్యులు బి.కృష్ణమూర్తి ఏచూరి చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో సిపియం నగర కమిటీ సభ్యులు కె.శ్రీనివాసరావు, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు షేక్ అబ్దుల్ సలీం ప్రసంగించారు. కార్యక్రమానికి స్తానిక శాఖ కార్యదర్శి టి.రాధ అధ్యక్షత వహించగా పార్టీ సభ్యులు యం.రాము, సుబ్బరాయుడు, కొలా వాసు, నక్క మస్తాన్, సుచరిత, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో నిర్వహించిన సంస్మరణ సభలో అని సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు పాల్గొని ప్రసంగించారు. తొలిత ఏచూరి చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు్ ఆది నికల్సన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్. మస్తాన్‌వలి, సి.పద్మనాభుడు, నాయుడుపద్మ, కొత్తపల్లి శ్రీనివాసరావు, అచ్యుత కుమారి, కాలనీవాసులు పాల్గొన్నారు. ఇన్నర్ రింగురోడ్డులోని ప్రగతి నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎస్.కె అబ్దుల్ ఘని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పార్టీ సభ్యులు జి.బాబు, రాగి వెంకటేశ్వరరావు, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మంగళగిరి మండలం కాజా గ్రామంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి. కోటేశ్వరి, నాయకులు తమ్మా ప్రసాదరెడ్డి, ఈదా ప్రతాప రెడ్డి, కుమార స్వామి, అప్పికట్ల ప్రకాశరావు, గాదె రామారావు, వెంకటరామయ్య, ఆది శేఖర్, సుమ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.


అంబేద్కర్ నగర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు


సుందరయ్య నగర్‌లో


ప్రగతినగర్‌లో


మంగళగిరి మండలం కాజలో